


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 81, పేజీలు - 12

మంగళవారం, జూన్ 6, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## బీసీ రాగంతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కేనా.?

- కర్ణాటక గెలుపుతో ఊపుమీదున్న కాంగ్రెస్
- తెలంగాణలో కర్ణాటక మంత్రం ఫలించేనా
- బీసీ రిజర్వేషన్లు 40 శాతం పెంచేందుకు సిద్ధమన్న కాంగ్రెస్ పార్టీ
- రాష్ట్రంలో గెలుపోటములను డిసైడ్ చేయనున్న బీసీ వర్గాలు.
- సీట్ల కేటాయింపుల్లో బీసీలకు పెద్ద పీట

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వచ్చేఎన్నికల్లో గెలుపే ముఖ్యంగా అన్ని పార్టీలు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు.దీనిలో భాగంగానే తమ శక్తి యుక్తులను ఒడిగట్టి వ్యూహ రచనలు చేయడంలో తల మునకలై ఉన్నారు. ఇక కర్ణాటక ఎన్నికల్లో విజయంతో రాష్ట్ర కాంగ్రెస్ మంచి దూకుడు మీద ఉంది. వరుస బహిరంగ సభలు, పర్యటనలు నిర్వహిస్తున్న హస్తంపార్టీ నేతలు రాష్ట్ర ప్రజల దృష్టి కాంగ్రెస్ పై పడేలా వ్యూహాలను రచస్తున్నారు. ముఖ్యంగా కర్ణాటక ఎన్నికల్లో విజయం హస్తం నేతలకు సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని చెప్పక తప్పదు. ఈ జోష్ అలాగే కొనసాగలంటే తెలంగాణలో కూడా కర్నాటక తరహా వ్యూహరచన అమలు చేస్తేనే మంచిదని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తుందని సమాచారం. కర్ణాటకలో సామాజిక వర్గాల ప్రజలను ప్రజలను ఆకర్శించడంలో కాంగ్రెస్ వ్యూహం ఫలించింది ఆ రాష్ట్రంలో అధిక శాతం ఉన్న లింగాయత్, ఒక్కలింగ, వంటి వర్గాల వారికి అధిక సీట్లు కేటాయించడంతో వారి ఓటు బ్యాంకు అంతా కాంగ్రెస్ వైపు తిరిగేలా హస్తం నేతలు జాగ్రత్త పడ్డారు. ఇప్పుడు అదే తరహాలోనే తెలంగాణలో కూడా కుల సమీకరణలను దృష్టిలో ఉంచుకొని వ్యూహరచన చేస్తోంది హస్తం పార్టీ. తెలంగాణలో బీసీ ఓటు బ్యాంకు ఎక్కువ. ఏ పార్టీ అయిన గెలుపోటములను డిసైడ్ చేయడంలో ఈ వర్గం ప్రజల పాత్ర అధికంగా ఉంటుంది. తెలంగాణలో మొదటి నుంచి కూడా 8లో ▶

## ఒడిశా ఘటనతో రైల్వే అలర్ట్

- దేశవ్యాప్తంగా సిగ్నల్స్ తనిఖీకి స్పెషల్ డ్రైవ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో తాజాగా చోటు చేసుకున్న మూడు రైళ్ల ఢీ ఘటన రైల్వేల్ని ఉలిక్కిపడేలా చేసింది. ముఖ్యంగా వందే భారత్ రైళ్లంటూ నానా హంగామా చేస్తున్న కాలంలో ఇలాంటి ఘటన ఒక్కటి జరిగితే ఎంత ప్రాణనష్టం, ఆస్తినష్టం ఉంటుందో అందరికీ అర్థమైంది. దీంతో రైల్వేలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరిగి ప్రయాణికుల్లో ధైర్యం నింపేందుకు రైల్వేశాఖ కీలక చర్యలు తీసుకుంటోంది. ఒడిశా రైలు ప్రమాదంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించిన 24 గంటల లోపే.. రైల్వే మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత "డబుల్ లాకింగ్" పై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు సిగ్నలింగ్ సిస్టమ్‌లపై 8లో ▶

## పొంగులేటికి బంపరాఫర్

- డిప్యూటీ సీఎంతో పాటు అడిగిన వారికి సీట్లు
- ఆఫర్ చేసిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు పాల్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయాల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారం ఎటూ తేలటం లేదు. బీఆర్ఎస్ పార్టీ ఆయన్ను సస్పెండ్ చేశాక ఏ పార్టీలోనూ 8లో ▶

## కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తాం

- ఉద్యోగ సంఘాలతో ఏపీ మంత్రుల కమిటీ భేటీ
- ఐదేళ్ల సర్వీసు పూర్తయిన కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్న బొత్స
- కొత్త పీఆర్సీ కమిటీ ఏర్పాటుపై కేబినెట్ కమిటీలో చర్చిస్తామని వెల్లడి



8లో ▶

## విశాఖపట్నం ఐటీకి చిరునామా కావాలి

- పెట్టుబడులు, పురోగతిపై అధికారులతో సీఎం జగన్ సమీక్ష

- గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఒప్పందాల అమలుపై సీఎం సమీక్ష
- ప్రముఖ సంస్థలతో సంప్రదింపులు కొనసాగించాలని ఆదేశాలు
- ఐటీ, ఐటీ ఆధారిత సేవా రంగాలకు విశాఖ హబ్ కావాలని స్పష్టం

అమరావతి (ప్రశ్న న్యూస్) గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ఒప్పందాలు, కార్యరూపంలోకి ప్రతిపాదనలు అంశంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారులతో చర్చించారు. పెట్టుబడులకు సంబంధించి మరికొన్ని వివరాలనూ అధికారులు ముఖ్యమంత్రి జగన్ కి వివరించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పది సార్లు ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించి.. 59 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని అధికారులు వివరించారు. వీటి ద్వారా రూ. 3,39,959 కోట్ల పెట్టుబడులు, 2,34,378 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయని వెల్లడించారు.

### నాలుగేళ్ళలో ఏం జరిగింది

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బాద్యతలు చేపట్టిన తరువాత పరిశ్రమలు, వాటి పురోగితికి సంబందించిన అంశాలపై సమీక్షా సమావేశంలో సమగ్రంగా చర్చ జరిగింది. ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగేళ్లలో వృద్ధిని గురించి అదికారలు సీఎంకు 8లో ▶



## భారత్ భవన్‌కు శంకుస్థాపన

- హైదరాబాద్‌లో భారత్ భవన్‌కు కేసీఆర్ భూమి పూజ
- దేశంలోని ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా బిల్డింగ్ నిర్మాణం
- కోకాపేటలో 11 ఎకరాల్లో 15 అంతస్తుల భారీ భవనం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ మరో సరికొత్త కట్టడానికి శ్రీకారం చుట్టారు. అయితే ఈసారి మాత్రం తమ బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కట్టడం అది. కోకాపేటలో సుమారు 11 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో భారీ భవనాన్ని నిర్మించేందుకు సీఎం కేసీఆర్ భూమి పూజ చేశారు. అయితే దేశంలోనే తొలిసారిగా ఏ ఇతర రాజకీయ పార్టీకి లేనట్టుగా అత్యాధునిక సాంకేతికతతో భారత్ భవన్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్, హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ బిల్డింగ్‌ను నిర్మించతలిచారు. అయితే ఈ భారత్ భవన్ ప్రత్యేకతలు తెలిస్తే మాత్రం దిమ్మతిరిగిపోవాల్సిందే. అయితే జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని దేశ రాజధాని ఢిల్లీలో నిర్మించారు. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల్లోనూ పక్కా పార్టీ 8లో ▶

## బీజేపీ-బీఆర్ఎస్ రెండూ ఒకటే

- సీఎం కారుకు కమలం ముసుగేసారన్న షర్మల

**అమరావతి (ప్రశ్న న్యూస్)** కారు-కమలం రెండూ ఒక్కటేనన్న తళతళ మెరుపు తెలంగాణ సీఎం చంద్రశేఖర్ రావు మొఖంలో కొట్టొచ్చినట్టు కనపడుతుందన్నారు వైయ్యస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. నోరు విప్పితే బీజేపీని తిట్టే సీఎం, మోడీని పల్లెత్తుమాట కూడా అనడం లేదన్నారు. బిడ్డ లిక్కర్ స్కాంలో దొరకగానే ఢిల్లీకి వెళ్లి రహస్యంగా బీజేపీకి పొర్లు దండాలు పెట్టాడని, కొడుకు రియల్ ఎస్టేట్ మాఫియా బయటపడకుండా బీజేపీ అధిష్టానానికి మోకాళ్లు వంచాడని మండిపట్టారు షర్మిల. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో సీఎం దోచుకున్న లక్ష కోట్ల గురించి అడగవద్దని బీజేపీకి సలాం కొట్టిందని షర్మిల మండిపడ్డారు. 8లో ▶



## రాయలసీమపై టీడీపీ ఫోకస్

- త్వరలో కీలక ప్రకటనలు చేయనున్న నారా లోకేష్

- కమలాపురం నియోజకవర్గం నుంచి కడప నియోజకవర్గంలోకి ప్రవేశం
- వైసీపీ నేతలకు హెచ్చరికలు చేసిన లోకేశ్
- కమలాపురంలో టీడీపీని గెలిపించాలని విజ్ఞప్తి
- నియోజకవర్గానికి అభివృద్ధిని పరిచయం చేస్తామని హామీ



కడప (ప్రశ్న న్యూస్) ఏపీలో ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం దూకుడుగా వ్యవహరిస్తోంది. ఎన్టీఆర్ 8లో ▶

### హైదరాబాద్‌లో 1.83 లక్షల కోట్లకు

## ఐటీ ఎగుమతులు

- వార్షిక ఐటీ నివేదిక విడుదల



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ కేంద్రంగా 2013-14లో ఐటీ ఉత్పత్తులు రూ.56 వేలు కోట్లుగా ఉంటే, అది నేడు రూ.1.83 లక్షల కోట్లకు చేరిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరం ఐటీ రంగంలో దూసుకుపోతోందని చెప్పారు. హైటెక్ సిటీలోని టీ హబ్‌లో మంత్రి కేటీఆర్ సోమవారం (జూన్ 5) 9వ వార్షిక ఐటీ నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఐటీ రంగంలో బెంగళూరుతో పోటీ పడేలా హైదరాబాద్‌ను 8లో ▶

## ఐదు రోజులు జర జాగ్రత్త

- ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రానున్న 5 రోజులు ప్రజలు కొంచెం జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచిస్తోంది. ఈ ఐదు రోజులు తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది వాతావరణ శాఖ. పగటి ఉష్ణోగ్రతలు 8లో ▶

# మంథని అటవీ శాఖ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవం



**మంథని( ప్రశ్న న్యూస్ )**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం అటవీ శాఖ మంథని రేంజ్ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారిసి హెచ్.శివయ్య మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సిహెచ్. శివయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హరితహారంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు. అడవులను రక్షించడంలో అందరూ పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. శ్రీనివాసరావు అటవీ క్షేత్రాధికారి మంథని, ఎన్ రమేష్ డిఆర్ఓ మంథని, బీట్ అధికారులు జి.శ్రీనివాస్, జి.రామ్మూర్తి,కే.పవన్ కుమార్ రాము డాటా ఎంట్రీ ఆపరేటర్ మరియు వాచర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం తోనే రాష్ట్రం ప్రగతి పథం లో ముందుకు

# వ్యవసాయానికి ఉచిత విద్యుత్ తో రాష్ట్రం అన్న పూర్ణగ విలసిల్లుతోంది

**- పారిశ్రామిక అభివృద్ధి తో మరో మైలురాయి గా అధిగ మించుతోంది**

**- నిత్య కోతల నుండి నిరంతర వెలిగలకు ప్రస్థానం**

**- రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అతి కొద్ది.కాలం లోనే ముఖ్యమంత్రి తీసుకున్న విద్యుత్ సంస్కరణ విశయం.లో ఎంతో ప్రగతి సాధించిందని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంషాబాద్ మండల పరిధి లోని మదన పల్లి తండా లో సోమవారం జరిగిన విద్యుత్ ప్రగతి లో బాగంగా విద్యుత్ శాఖా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా పాలనాదికారి హరీష్ రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విద్యుత్ ఉన్నత అధికారులు.పెద్ద ఎత్తున పాల్గొన్నారు.విద్యుత్ శాఖా అధ్వర్యంలో ఎమ్మెల్యే కలెక్టర్ ఇతర ప్రజా ప్రతినిధులను. ఘనంగా సన్మానించారు.తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఎమ్మెల్యే.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చిన తర్వాత విద్యుత్ లో ఎంత మార్పు వచ్చిందో ప్రజల గమనించాలన్నారు. గతంలో వేసవికాలం వచ్చిందంటే కరెంటు లేక ఉక్కపోతతో చెట్ల కింద ఎక్కడో కూర్చుని వారిని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కరెంటు సమస్య లేవని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచితంగా విద్యుత్ అందించడం వలన ఈ రోజు రాష్ట్రంలో పాడి పంటలు సిరిసంపదలతో రాష్ట్రం అన్నపూర్ణ దేశంగా విలసిల్లుతుందని ఆయన అన్నారు. హైదరాబాదు లాంటి



మహానగలు విద్యుత్ అంతరాయం లేకుండా 400 కే.వి 220%ఎవి% 132 స్థాయిలో ఆధునిక రింగ్ మెయిన్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అంతేకాకుండా బ్యూటీ విఫలమై సందర్భాల్లో కూడా హైదరాబాద్ మహానటి విద్యుత్ తంత్రాలు లేకుండా ఐలాండ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని ఇది ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. జిల్లా పాలనాధికారి హరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని విద్యుత్ ప్రత్తి సరఫరా పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి పటిష్టం చేయడానికి కొన్ని కోట్లు వెచ్చించడం జరిగిందని ఆయన అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని విధంగా వ్యవసాయంగానికి న్యాయమైన ఉచిత విద్యుత్ అందిస్తుందని నిరంతర విద్యుత్ సరఫరాతో భారతదేశ ధాన్యకారంగా తెలంగాణ మారిందన్న ఆయన అన్నారు కోతలేని నాణ్యమైన విద్యుత్ సరఫరా పరిశ్రమలకు గమనిస్తానంగా మారిన తెలంగాణ పెరిగిన ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయని నాణ్యమైన విద్యుత్ సరఫరా ల తెలంగాణ వరదాయంగా కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి జిల్లా బహుళార్థ ఎత్తుపోతుల పథకాలు కూడా వచ్చాయని ఆయన అన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు నిత్యం కష్టపడడం వల్లే ఇది సాధ్యమైందని విద్యుత్ శాఖలో పనిచేస్తున్నటువంటి అధికారులు కూడా మనం అభినందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ , జడ్పిటిసి తన్వి రాజు వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్ , చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి , ఏ ఎం.సి చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , అధ్యక్షులు చంద్రారెడ్డి , ఆర్.డి.ఓ చంద్రకళ , ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీఓ వసంత లక్ష్మి గారు, ఎంపివో ఉష , ఎంపిటిసి లు, వార్డు సభ్యులు, ,కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తధితరులు పాల్గొనడం జరిగింది.

# కర్నే మురళి కుమార్తెను పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కర్నే మురళి కుమార్తె లేఖన నక్షత్ర వారం రోజులు నుండి టైఫాయిడ్, డెంగ్యూ జ్వరంతో ఆరాధ్య పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఇబ్బంది పడుతుంది. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రతిరోజూ ఉదయం సాయంత్రం ఫోన్ చేసి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ ముందస్తు జాగ్రత్తగా అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్ లో నిపుణులైన పిల్లల డాక్టర్ ని సైతం సిద్ధం చేశారు. కర్నే మురళిని తమ్ముడి కంటే ఎక్కువగా చూసుకునే రేగా 14 ఏళ్లుగా అన్నీ తానై ఏ కష్టం రాకుండా మురళికి అండగా ఉంటున్నారు. కొత్తగూడెం రైటర్ బస్తీలో నివాసం ఉంటున్న మురళి ఇంటికి వచ్చిన ప్రభుత్వ విప్ కర్నే మురళి కుమార్తెను మురళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే సతీమణి రేగా సుధా రాణికి ఫోన్ చేసిన రేగా కాంతారావు పెద్దమ్మతో మాట్లాడమని లేఖన నక్షత్రతో ఫోన్లో మాట్లాడించారు.

# రాష్ట్ర అభివృద్ధికి సంకేతంగా తెలంగాణ ప్రభుత్వం నిలిచింది

**- ప్రగతి పదంలో ముందుకు సాగే విధంగా నిరంతరం కృషి**

**- రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు**

**- కోకాపేట్ లో భారత్ భవన్ భూమి పూజ కార్యక్రమంలో**

**- ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు.**

**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర అభివృద్ధికి సంకేతంగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందని రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు నడిచే విధంగా ఎన్నో సహసోపే త నిర్ణయాలు తీసుకుంటుందని రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ఈ ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కోకాపేటలో సోమవారం భారత్ భవన్ నిర్మాణం లో భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు రాజీవ్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ



స్థానంలో ఉందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువలో తెలంగాణ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ మంత్రులు, గౌరవ ఎమ్మెల్యేలు, గౌరవా ఎమ్మెల్సీలు, మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే శ్రీ టి ప్రకాష్ గౌడ్ ఎంపీపీ



దిద్యాల జయమ్మ శ్రీనివాస్ , జడ్పిటిసి తన్వి రాజు, చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి , ఏ ఎం సి చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , అధ్యక్షులు చంద్రారెడ్డి , మరియు ఎంపిటిసి లు, వార్డు సభ్యులు, ,కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తధితరులు పాల్గొన్నారు.

# నేటి యువత క్రీడల పై దృష్టి సారించాలి

**- క్రీడల వల్లనే మానసికోల్లాసం**

**శారీరక దృఢత్వం అలవడుతుంది**

**- క్రీడల తో పోటీ తత్వం అలబడుతుంది**

**- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బైతి శ్రీధర్.**





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** నేటి యువత క్రీడల పై దృష్టి సారించాలనీ క్రీడల వల్ల మానసి కోల్లాసం తో పాటు శారీరక ధృఢత్వం అలవడుతుంది అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బైతి శ్రీధర్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ గ్రామంలో సోమవారం గిరిజనమోర్చా మండల అధ్యక్షుడు రవి నాయక్ అధ్వర్యంలో నిర్వహించుచున్న కొర్ర సుభాష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్ క్రీడలను ప్రారంభించారు. నిర్వాహకులు ఘనంగా ముఖ్య అతిథులను సన్మానించారు. తదనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బైతి శ్రీధర్ మాట్లాడుతూ నేటి యువత క్రీడారంగంపై ఎక్కువ ఆసక్తి పెంచుకోవాలని ప్రతి ఒక్క యువకుడు క్రీడారంగంలో ముందుండాలిఅని జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలలో ప్రతి యువకుడు క్రీడారంగంలో ఎదగాలని మన దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అలాగే ప్రతి ఒక్క యువకునికి స్పోర్ట్స్ పరంగా అండగా ఉంటానని బైతి శ్రీధర్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు యువకుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతాయని క్రీడల వల్ల శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత అలవడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమములో %దీజీవీ% రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సిద్దు,శ్రీకాంత్,కుమార్, రాకేష్, సురేష్, హరీష్, కిరణ్ తడితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**- వ్యవసాయ రంగానికి కుల వృత్తులు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం**

**- రాష్టాన్ని అభివృద్ధి పధం లో ముందుకు నడిపిస్తున్న దార్శనికుడు కేసీఅర్**

**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)**తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు విద్యుత్ విజయోత్సవ సంబరాలు శంషాబాద్ మండలం ముచ్చింతల్ సబ్ స్టేషన్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ జిల్లా కలెక్టర్ హరీష్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వంలో విద్యుత్ రంగంలో వచ్చిన మార్పులు సంస్కరణల గురించి ఎస్ ఇ గోపయ్య వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్ రంగంలో సాధించిన పురోగతిని డాక్యుమెంటరీ ప్రదర్శన గావించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రజలు విద్యుత్ వల్ల పడిన ఇబ్బందులను గురించి వివరించారు. ప్రస్తుతం నిరంతరం విద్యుత్ అన్ని రంగాలకు అందుతున్నట్లు తెలిపారు. అలాగే కులవత్తుల వారికి కూడా ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం అని గుర్తించారు. ఇదంతా కేసిఆర్ గారి విజన్ వల్లనే సాధ్యమైందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ గారు, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సుష్మ మహేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , జెడ్పిటీసి నీరటి తన్విరాజు ముదిరాజ్ , ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ ,



వై స్ ఎం పీ పీ నీల మోహన్ తెరాస మండల అధ్యక్షులు చంద్రా రెడ్డి సర్పంచులు,దండు ఇస్తారి అలి.కోల్ తండా సర్పంచ్ రేణుక రాజు పెద్ద షాపూర్ చెక్కల చంద్ర శేఖర్ హమీదుల్ల.నగర్ గ్రామ సర్పంచ్ వట్టేల



సతీష్ కుమార్ ముచింతల్ సునిత చంద్రయ్య రషీద్ గూడా రాణి రాజు కా చారం సర్పంచ్ రామ్

గోపాల్ కవ్వా గూడా రమేష్ యాదవ్ తదితరులు తెరాస నాయకులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్ మై లారం విద్యా చరణ్ విద్యుత్ శాఖా అధికారులు సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పీటీసీలు, మరియు సీనియర్ నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# యువత స్వయం ఉపాధితో పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి రావాలి.

**- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బైతి శ్రీధర్.**



**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** యువత స్వయం ఉపాధితో నైపుణ్యాభివృద్ధిని సంపాదించి పది మంది ఉద్యోగాలకు అవకాశాలు కల్పించే స్థాయి కి రావాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బైతి శ్రీధర్ అన్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలోని సోమవారం నిర్వాహకులతో కలిసి ఎస్విజి డెవలపర్స్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నేటి యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని దీంతో పది మందికి అవకాశం కల్పించే స్థాయికి చేరుకోవాలని శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి జి డెవలపర్స్ నిర్వాహకులు సురేష్ రాచమల్ల తదితరులు పాల్గొన్నారు.

# మన పాఠశాల మనందరి బాధ్యత..!

**- ఘనంగా ప్రొఫిసర్ జయశంకర్ బడిబాట..**



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** (ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ,, మరియు గౌరవ ఎంపీపీ సోనీ అలాగే మండలంలో ఉన్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ఎస్ జూలూరుపాడు నుండి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించడం అయింది మరియు బడి ఈడు కలిగిన విద్యార్థుల ఇంటికి వెళ్లి నూతన విద్యార్థులను నమోదు చేయడం జరిగింది అలాగే గౌరవ డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం కోసం విద్యార్థుల యొక్క నమోదును పెంచాలని అలాగే నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాలకు ఇచ్చేసినటువంటి విద్యార్థులకు రెండు జతల బట్టలు మరియు మధ్యాహ్న భోజనం డిజిటల్ క్లాసులు ఉచిత నోట్ పుస్తకాలు మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్టుగా గౌరవ డిఈఓ తెలియజేశారు అలాగే గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ విద్యా సంవత్సరం యందు నూతన విద్యార్థులకు నమోదును పెంచే విధంగా అందరూ ఉపాధ్యాయులు ప్రయత్నించాలని తెలియజేయడం జరిగింది.

# సంపాదకీయం

## సహజ వనరులపై కోల్పోతున్న హక్కు

నీటి వ్యాపారం ప్రపంచ వ్యాపితంగా పెద్ద ఎత్తున కొనసాగుతున్నది. దాని విలువ 27 వేల కోట్ల డాలర్లు. నీటిపై వివిధ దేశాల్లో బడా బహుళ జాతి సంస్థలు ప్రభుత్వాల నుంచి హక్కులు పొంది నీటి వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలను తరలించుకు పోతున్నాయి. సహజ నీటి వనరులపై ప్రజలు హక్కులను కోల్పోతున్నారు. ప్రకృతి సహజమైన నీరు సకల జీవరాసులకు సహజంగా లభించాలి. నీటిని తాగు, సాగు అవసరాలకై ప్రజలందరికీ అందేలా చూడటం ప్రభుత్వాల కనీస బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చటం లో పాలక ప్రభుత్వాలు అత్యధికం విఫలమవుతూ వస్తున్నాయి. సహజమైన నీటి వనరులు లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఇంతటి ప్రాధాన్యత గల సహజమైన నీరు గత మూడు దశాబ్దాలకు పైగా ప్రైవేట్‌పరం చేయటం తీవ్రమైందిగత 70 సంవత్సరాల పైగా ప్రపంచ జనాభ మూడు రెట్లు పెరగగా, నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది. పరిశ్రమల వాడకానికి నీటి వినియోగం ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. పరిశ్రమలకు నీటి అవసరాలు పెరుగుతున్నకొద్దీ ప్రభుత్వ రాయితీలతో, ప్రజల సొమ్ముతో తమ నీటి అవసరాలను తీర్చుకోవటమే కాకుండా, నీటిపై తమ గుత్తాధిపత్యం కోసం పెట్టుబడి దారుల ప్రయత్నాలు ప్రారంభమైనాయి. పెట్టుబడిదారుల సహజ లక్షణమైన తక్షణ లాభమే తప్ప వారికి నిలకడైన అభివృద్ధి పట్టదు. తాగు నీటి అవస రాలు పెరగటంతో పెట్టుబడిదారులకు నీరు ఎంతో లాభసాటి వ్యాపారంగా మారింది. .ప్రైవేట్ కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మటం అంటే, అది మానవ జీవనానికి అత్యంత మౌలిక అవసరమైన నీటిని సాధారణ ప్రజ లకు నిరాకరించటమే. 75% వరకు నీటి వ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాల, అమెరికా బహుళ జాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్‌పరం చేయాలని విపరీతమైన వత్తిడి పెట్టి విజయం సాధించాయి.నీటిని ప్రైవేటీకరణ చేసినప్పుడు బ్రిటన్ లో 1988 -95 మధ్య నీటి బిల్లులు 67% పెరిగాయి. బొలీవియాలో మునిసిపల్ నీటి సరఫరా ప్రైవేటీకరణ తర్వాత నీటి బిల్లుల విపరీతంగా పెరిగాయి. ఆ దేశంలోని కొచమాంబ నగరంలో నీటి యుద్ధాలు జరిగాయి. ఫ్రాన్స్‌లో కూడా నీటి బిల్లులు 150% పెరిగాయి. ఆఫ్రికా ఖండంలో నీటి ప్రైవేటీకరణ తర్వాత ప్రజలకు నీటి హక్కు నిరాకరించబడింది. నీటి అమ్మకం ధరలు 45% పెరగగా, కంపెనీ లాభాలు 692% పెరిగాయి. ఈ కంపెనీల సిఇఒల జీతాలు 700% పెరిగాయి.భారత దేశంలో కూడా నీటి ప్రైవేటీకరణ పెద్ద ఎత్తున కొనసాగుతున్నది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ కనుసన్నల్లో దేశ జల విధానాలు రూపొందించడం జరుగుతున్నది. 2002 భారత ప్రభుత్వం జాతీయ జల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ విధానం ప్రకారం ఎక్కడ సాధ్యమైతే అక్కడ జల వనరుల పథకాల ప్లానింగ్, అభివృద్ధి, నిర్వహణ కోసం ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నది. ఒక దశాబ్ద కాలంలోనే దేశంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో నడిచే ప్రాజెక్టుల సంఖ్య 300కు చేరింది. మహారాష్ట్రలో 48, కర్ణాటకలో 26, తమిళనాడు 25, ఢిల్లీలో 20, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 ప్రాజెక్టులు ప్రైవేట్ భాగస్వామ్యంలో నడుస్తున్నాయి. నీటి సరఫరాలో ఇతర దేశాల్లో లాగానే భారత్‌లోనూ ప్రైవేట్ రంగం విఫమైంది. టాటా సమూహానికి చెందిన జెయుఎస్‌సిఒ, జెంషెడ్‌పూర్‌తో పాటు మైసూర్, భోపాల్, గ్వాలియర్, కొలకత్తా, హాల్దియా, ముజఫర్‌పూర్, చెన్నై నగరాల్లో జల నిర్వహణ బాధ్యతలు తీసుకుని విఫలమైయ్యాయి.జల విధానం రాక ముందే భారత దేశంలో 1990లో జల వనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. శివనాథ్ నదిలో 23 కిలో మీటర్ల దూరం పాటు రేడియస్ వాటర్ సప్లయ్‌కి 22 సంవత్సరాలు మధ్యపదేశ్ ప్రభుత్వం 1998లో ఒక కార్పొరేట్ సంస్థకు లీజుకు ఇచ్చింది. ఫలితంగా మొదటిసారి ఒక నది కార్పొరేట్ సంస్థ చేతుల్లోకి పోయింది. 23 కిలోమీటర్ల నదికి ఇరువైపులా కార్పొరేట్ సంస్థ కంచె వేసింది. ఫలితంగా ఆ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు నీటిని వాడుకోవటం పైనా, చేపల వేటపైనా నిషేధానికి గురైయ్యారు. ప్రైవేటీకరణ దుష్పరిణామాలను గమనించిన రాష్ట్ర పబ్లిక్ అకౌంట్ కమిటీ లీజు ఒప్పందాన్ని రద్దు చేయాలని సిఫార్సు చేసినా మధ్యప్రదేశ్ ప్రభుత్వం లీజుని కొనసాగించింది. సూయజ్, విలెండి, థేమ్స్ వాటర్, బెక్టేల్ వంటి పెద్ద బహుళ జాతి కంపెనీలు భారత దేశంలో నీటి ప్రాజెక్టులు నడుపుతున్నాయి.నీటి వ్యాపారం ద్వారా బడా కంపెనీలు వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తుండగా, ప్రజల జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయి. 1990లలో పార్లే కంపెనీ మన దేశంలో 'బిస్లరీ' పేరుతో వాటర్ బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. భారత దేశంలో 3 వేల ఆర్గనైజ్డ్ వాటర్ బాటిల్ కంపెనీలు, మరో 12 వేల అన్-ఆర్గనైజ్డ్ కంపెనీలు ఉన్నాయనే అంచనా ఉంది. పెప్సి, కోకాకోలా వంటి బహుళ జాతి కంపెనీలు ఆక్వాఫీనా, కీన్లీ వంటి బ్రాండ్లతో నీటి వ్యాపారం ద్వారా వేల కోట్ల భారత సంపదను కొల్లగొడుతున్నారు. బిస్లరీ, కీన్లే, ఆక్వాపీనా, బెయిలీ, హిమాలయన్ మినరల్ వాటర్, మానిక్ చంద్ ఆక్సీరిస్ మినరల్ వాటర్, టాటా వాటర్ ప్లస్, రైల్‌నీర్‌లు భారత దేశంలో అతిపెద్ద వాటర్ కంపెనీలు. 2022 నాటికి భారత్‌లో 43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా, 2024 నాటికి ప్రతి సంవత్సరం 6,500 కోట్ల నీటి వ్యాపారం జరుగుతుందనే అంచనా ఉంది.బడా వ్యాపార సంస్థల నీటి వ్యాపారం ప్రమాదంగా మారి ప్రపంచ వ్యాపితంగా నీటి కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడతారని అనేక మంది నిపుణులు తెలియచేస్తున్నారు. భారత దేశంలో 2050 నాటికి నీటి సంక్షోభం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని కూడా నివేదికలు తెలుపుతున్నాయి. ఈ పరిస్థితుల నుంచి ప్రజలు బయటపడాలంటే, సహజ నీటి వనరులపై ప్రజలదే హక్కని, నీటి వనరులను ప్రైవేటీకరణ చేసే హక్కు ప్రభుత్వాలకు లేదని, బహుళ జాతి కంపెనీల నీటి వ్యాపార అనుమతులను రద్దు చేయాలని ప్రపంచ దేశాల ప్రజలు, భారత దేశం ప్రజలు ఉద్యమించాలి.

# అన్నం, రుమాలీ రోటీలోకి అదిరిపోయే మటన్ రోగన్ జోష్!



పర్యాటకుల్ని ఆకర్షించే ప్రదేశాల్లో కశ్మీర్ అందాలు మొదటి స్థానంలో ఉంటాయి. అక్కడి పర్యావరణానికి తగ్గట్టుగానే కశ్మీరి వంటకాలు అమోఘమైన రుచితో నోరూరిస్తుంటాయి. కశ్మీరీలనేగాక పర్యాటకుల్ని విపరీతంగా ఆకట్టుకునే కొన్ని వంటకాలను మన ఇంట్లోనే ఎలా వండుకోవచ్చో తెలుసుకుందాం...

**దమ్ ఆలూ :** కావలసినవి: బేబీ పొటాటోలు పది, నీళ్లు కప్పు, ఆయిల్ డీప్‌ఫ్రైకి సరిపడా.

కూర కోసం: ఆయిల్ రెండు టేబుల్ స్పూన్లు, జీలకర్ర అరటేబుల్ స్పూను, దాల్చిన చెక్క అంగుళం ముక్క, నల్ల యాలుక్కాయలు రెండు, సాధారణ యాలుక్కాయలు రెండు, లవంగాలు ఐదు, ఇంగువ చిటికెడు, కశ్మీరి ఎండు మిర్చి కారం టీస్పూను, నీళ్లు కప్పు, పెరుగు ముప్పావు కప్పు, శొంఠి పొడి టీస్పూను, సోంపు పొడి రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు రుచికి సరిపడా, గరం మసాలా పావుటీస్పూను.


**తయారీ..** ముందుగా పొటాటోలను శుభ్రంగా కడిగి కప్పు నీళు పోసి ఒక విజిల్ వచ్చేంత వరకు ఉడికించాలి. ఉడికిన దుంపలను తొక్కతీసి ఫోర్క్‌తో చిన్న రంధ్రాలు పెట్టుకోవాలి. ఇప్పుడు బాగా వేడెక్కిన ఆయిల్‌లో దుంపలను బంగారు వర్ణం, క్రిస్పీగా మారేంత వరకు డీప్‌ఫ్రై చేయాలి.ఇప్పుడు స్టవ్ మీద మరో బాణలి పెట్టి ఆయిల్ వేసి, వేడెక్కిన తరువాత జీలకర్ర, దాల్చిన చెక్క, నల్ల యాలుక్కాయలు, యాలుక్కాయలు, ఇంగువ వేసి దోరగా వేయించాలి. ?ఇవన్నీ వేగాక స్టవ్ ఆపేసి కశ్మీరి కారం వేసి తిప్పాలి.తర్వాత పెరుగు వేసి ఉండలు లేకుండా చక్కగా కలుపుకోవాలి.ఇప్పుడు శొంఠిపొడి, సోంపు పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి.ఈ మసాలా మిశ్రమంలో డీప్‌ఫ్రై చేసిన బేబీపొటాటోలను వేయాలి. అరకప్పునుంచి కప్పు నీళ్లుపోసి మూతపెట్టి అరగంటపాటు సన్నని మంటమీద మగ్గనివ్వాలి. మధ్యమధ్యలో కలుపుకోవాలి. అరగంట తరువాత ఆయిల్ పైకితేలుతుంది. ఇప్పుడు గరం మసాలా వేసి తిప్పి దించేయాలి. అన్నం, రోటీలలోకి ఇది మంచి సైడ్ డిష్‌గా పనిచేస్తుంది.

**రోగన్ జోష్ కావలసినవి:** మటన్ ముక్కలు అరకేజీ, పెరుగు కప్పు, ఉప్పు రుచికి సరిపడా, ఆవనూనె అరకప్పు, నల్ల యాలుక్కాయలు రెండు, సాధారణ యాలుక్కాయలు నాలుగు, లవంగాలు నాలుగు, దాల్చిన చెక్క అంగుళం ముక్క, బిర్యానీ ఆకు ఒకటి, మిరియాలపొడి అరటీస్పూను, సోంపు పొడి టీస్పూను, ఇంగువ అరటీస్పూను, కశ్మీరీ ఎండుమిర్చికారం రెండు టీస్పూన్లు, రత్నజోట్ (ఒక రకమైన వేరు, రంగుకోసం వాడుతారు) అరంగుళం ముక్క, కొత్తిమీర గార్నిష్ కు సరిపడా

**మ్యారినేషన్ కోసం:** సోంపు గింజలు టీస్పూను, దాల్చిన చెక్క పొడి పావు టీస్పూను, కశ్మీరీ ఎండు మిర్చికారం టీస్పూను, మిరియాల పొడి అరటీస్పూను, యాలుక్కాయ పొడి అరటీస్పూను.

**తయారీ..** మటన్ ముక్కలను నాలుగైదు సార్లు శుభ్రంగా కడిగి నీళ్లు లేకుండా వడగట్టాలి.మటన్ ముక్కలకు మ్యారినేషన్ కోసం తీసుకున్న పదార్థాలు, కొద్దిగా ఉప్పు వేసి చక్కగా కలిపి గంటన్నరపాటు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి మందపాటి బాణలిలో ఆయిల్ వేసి వేడెక్కనివ్వాలి. కాగిన తరువాత బిర్యానీ ఆకులు, యాలుక్కాయలు, దాల్చిన చెక్క వంటి మసాలా దినుసులన్నీ వేయాలి. ఇవన్నీ ఒకనిమిషం పాటు వేగిన తరువాత నానబెట్టుకున్న మటన్‌ను వేసి పెద్ద మంట మీద తిప్పుతూ ఉడికించాలి.ఐదు నిమిషాల తరువాత ఇంగువ వేసి తిప్పాలి.తరువాత కప్పు నీళ్లుపోసి కలిపి, మూతపెట్టి సన్నని మంటమీద అరగంటపాటు ఉడికించాలి మరొక గిన్నెను తీసుకుని పెరుగు, కారం, సోంపు పొడి వేసి చక్కగా కలుపుకోవాలి. ఉడుకుతున్న మటన్ మిశ్రమంలో పెరుగు మిశ్రమాన్ని వేసి కలపాలి. ఇప్పుడే రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు రతన్ జోట్‌ను ఒక గిన్నెలో వేసి వేడినూనె పోసి ఐదు నిమిషాల పాటు నానబెట్టాలి. నానిన రతన్ జోట్ మిశ్రమాన్ని ఉడుకుతోన్న మటన్ మిశ్రమంలో వేయాలి.మటన్ ముక్కలు మెత్తబడిన తరువాత కొత్తి మీరతో గార్నిష్ చేస్తే ఎంతో రుచికరమైన రోగన్ జోష్ రెడీ. అన్నం, రుమాలీ రోటీలోకి ఇది చాలా బావుంటుంది.

# విటమిన్ 'ఏ' లోపిస్తే అంతే సంగతులు.. ఇవి తిన్నారంటే!




కొందరిలో ఎన్ని చర్యలు తీసుకున్నా, మొటిమలు తగ్గవు. అలాగే గాయాలు త్వరగా మానవు. కొందరు చిన్నారులలో అయితే ఎదుగుదల సరిగా ఉండదు. విటమిన్ ఏ లోపం ఉన్న వారిలో ఈ సమస్యలన్నీ కనిపిస్తాయి. మీ పిల్లలు సరిగా ఎగకపోతున్నా, మీకు అయిన గాయాలు త్వరగా మానకపోతున్నా విటమిన్ ఎ లోపించినట్లు భావించాలి.కొందరిలో నిత్యం గొంతు, ఛాతీ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. సీజన్‌తో సంబంధం లేకుండా ఈ సమస్య వేధిస్తుంటుంది. దీనికి కూడా విటమిన్ ఏ లోపం కారణమై ఉండొచ్చు.చిన్నారుల్లో విటమిన్ లోపం ఉంటే ఎదుగుదల సరిగ్గా ఉండదు. కాబట్టి చిన్నారుల ఎదుగుదలలో ఆశించిన స్థాయిలో మార్పు కనిపించకపోతే చిన్నపిల్లల వైద్య నిపుణులు సంప్రదించడం ఉత్తమం.విటమిన్ ఏ లోపం ఉన్న వారిలో సంతాన లోపం కూడా ఉండే అవకాశాలు ఉంటాయి. ప్రత్యుత్పత్తి వ్యవస్థ సరిగ్గా పనిచేయాలన్నా విటమిన్ ఎ తగినంత ఉండాలి. కాబట్టి దీర్ఘకాలంగా సంతాన లోపంతో బాధపడేవారిలో ఈ విటమిన్ లోపం ఉండే అవకాశాలు లేకపోలేవు.విటమిన్ ఏ లోపం కారణంగా కంటి సంబంధిత వ్యాధులు వస్తాయని మనందరికీ తెలుసిందే. మరీ ముఖ్యంగా విటమిన్ ఏ లోపం ఎక్కువైతే రే చీకటి వస్తుంది. రాత్రుళ్లు కంటి చూపు సరిగ్గా లేకుంటే విటమిన్ ఏ లోపం ఉందని గుర్తించాలి.కొందరిలో తరుచూ కళ్లు పొడిబారుతుంటాయి. విటమిన్ ఏ లోపం ఉండే వారిలో కనిపించే ప్రధాన లక్షణాల్లో ఇదీ ఒకటి. కాబట్టి ఇలాంటి సమస్య దీర్ఘకాలంగా వేధిస్తుంటే వైద్యులను సంప్రదించాలి.విటమిన్ ఏ లోపం కారణంగా చర్మ సంబంధిత వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా చర్మం పొడి బారుతుంటుంది. దీర్ఘ కాలంగా పొడి చర్మం సమస్య వేధిస్తుంటే విటమిన్ ఏ లోపమని గుర్తించాలి.పైన చెప్పుకున్న లక్షణాలన్నీ విటమిన్ ఏ లోపం వల్లే వచ్చేవే అయినప్పటికీ.. కొన్ని ఇతర అనారోగ్య సమస్యల వల్ల కూడా లక్షణాలు కనిపిస్తుంటాయి. కాబట్టి వీటినే ప్రామాణికంగా తీసుకొని విటమిన్ ఏ లోపమనే నిర్ణయానికి రాకుండా వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

**క్యారట్లు:** విటమిన్ ఏ కి ఉత్తమ ఆహారం క్యారట్లు. క్యారట్ హల్వా అందరికీ ఇష్టమే కానీ, క్యారట్స్ లో ఉన్న పోషకాలు మనకి అందాలంటే మాత్రం పచ్చివి తింటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. లేదా జ్యూస్ తీసుకుని తాగచ్చు.చిలగడ దుంప: చిలగడ దుంప లో కూడా విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. ఇది మంచి చిరుతిండి. దీనిని ఉడకబెట్టి తినేయవచ్చు. లేదంటే, వీటితో ఇతర రకాల పిండివంటలు చేసుకోవచ్చు. సూప్స్, సలాడ్స్ కూడా బాగుంటాయి. తక్కువ మోతాదులో పచ్చివి తిన్నా మంచిదే. ఆకు కూరలు: ఒకప్పుడు ఆకుకూరలు లేని భోజనం ఉండేది కాదు. మీకు గుర్తుంటే చిన్నప్పుడు ముందు ఆకు కూరలే తినమనేవాళ్ళు కూడా. అయితే, ఆకు కూరల్లో ఉండే పోషకాలన్నీ మనకి అందాలంటే వాటిని సరిగ్గా వండాలి. అంటే, ఎంత తక్కువ వండితే అంత ఎక్కువ మంచిది.గుమ్మడికాయ: తియ్య గుమ్మడికాయ పులుసు తినని వారు ఉండరు. తియ్య గుమ్మడి ఎంత రుచిగా ఉంటుందో అంత ఆరోగ్యకరం కూడా. ఒక్క పులుసే కాదు, తియ్య గుమ్మడి తో సూప్స్, పైస్, స్నాక్స్ వంటివి చేసుకోవచ్చు. తియ్యగుమ్మడిలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది.పాలు: మనందరం చిన్న పిల్లలకి రెగ్యులర్ గా ఒక గ్లాస్ పాలు ఇస్తాం. పాలలో కాల్షియమే కాదు విటమిన్ ఏ కూడా ఉంటుంది. పిల్లలతో పాటూ పెద్ద వాళ్ళు కూడా ఒక గ్లాస్ పాలు తాగడం వల్ల ఎన్నో డిసీజెస్ నించి రక్షింపబడతాం.టొమాటో: టొమాటో మన వంటల్లో నిత్యం ఉండే పదార్థమే. పప్పు, కూర, రసం, పచ్చడి ఎందులోనైనా అందులో కొంచెం టొమాటో ఉంటే వచ్చే రుచే వేరు. పైగా ఇవన్నీ కేవలం టొమాటో తోనే కూడా చేసుకోవచ్చు. విటమిన్ ఏ మాత్రమే కాక టొమాటో లో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలం గా ఉన్నాయి. ఇవి కాన్సర్ సెల్స్ పెరగకుండా అడ్డుకుంటాయి. ఇందులో ఉండే క్రోమియం బ్లడ్ షుగర్ లెవెల్స్ ని అదుపులో ఉంచుతుంది. విటమిన్ ఎ ను పొందడం కోసం ట్యాబ్లెట్లు, ఇతర సప్లిమెంట్లపై ఆధార పడటం కన్నా, అది మెండుగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవడం ఉత్తమం.

## 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన

# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.

**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది.చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహరం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.

**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి.అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు.సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి.అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు.



సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు. కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది.టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది.బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది.దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా.అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.

## ఘనంగా లీడర్ షిప్ డెవలేప్మెంట్ మిషన్ (ఎల్ డి ఎం) కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా ఎల్ డి ఎం కో ఆర్డినేటర్ మద్దినేని రమేష్.**





**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** మండల కేంద్రంలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ స్థాయి లీడర్షిప్ డెవలప్ మెంట్ మిషన్ ప్రోగ్రాం ను వైరా నియోజికావర్గ నాయకులు రాందాస్ నాయక్ అధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దినేని రమేష్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను నాయకులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఏఐసీసీ ఈ ప్రోగ్రాం చేపట్టిందని కాంగ్రెస్ పార్టీలో యువత కు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు పొదిల హరినాథ్, వేముల కృష్ణ ప్రసాద్, మండల అధ్యక్షుడు బొడ్డు కృష్ణయ్య, వైస్ ప్రెసిడెంట్ లకావత్ లచ్చు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాపలమడుగు నరసింహారావు, అల్లాడి నరసింహారావు, పాపిన్ని జనార్దన్, చిలుకూరి కృష్ణయ్య, అంగోత్ కృష్ణ,మాలోత్ నగేష్,గుగులోత్ శ్రీను,బానోత్ బాబు,తాళ్లూరి అచ్చయ్య భూక్యా హుస్సేన్, మండల కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా గర్జన బహిరంగ సభ.

**- జూన్11బహిరంగసభ**

**జయప్రదం చేయండి.. గుండెపిన్ని..**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) దేశంలో రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారాని కై లక్షలాదిమంది ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమం సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిందని దీని ముగింపు సందర్భంగా జూన్ 11 న కొత్తగూడెం కేంద్రంలో ప్రజా బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జూలూరుపాడు మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు సోమవారం గుండెపుడిలో వాల్పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోడు సాగుదారులకు హక్కు పత్రాలు, పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ధర కల్పించాలి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు రైతు రుణమాఫీ పథకం అమలు చేయాలి అర్హులైన నిరుపేదలకు ఆరు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో, ఎస్కే నాగుల మీరా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింత స్వరాజ్యరావు , యాస రోశయ్య, చాంద్ పాషా వెంకటేశ్వర్లు వలమల్ల సామేలు భోగిని వెంకటేశ్వర్లు దుద్దుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

## మంథని ప్రాంత ప్రజలు చిమ్మ చీకట్లో ఉంటే గత పాలకులు ఎక్కడ ఉండేవారు..?

## గత పాలకులు ఏనాడైనా పట్టించుకున్నారా..?



**మంథని (ప్రశ్న న్యూస్ )**జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ : మంథని ప్రాంత ప్రజలు చిమ్మ చీకట్లో ఉంటే గత పాలకులు ఎక్కడ ఉండేవారు..? గత పాలకులు ఏనాడైనా పట్టించుకున్నారా..? అని పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మంథని ప్రాంతంలో కరెంటు కోతలతో ఎంతోమంది రైతులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం గత ప్రభుత్వానిది కాదా అని అన్నారు. సోమవారం మంథనిలోని ఎస్ ఎల్బి గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవల్లో భాగంగా విద్యుత్ శాఖ విజయోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్,భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని,పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పాలనలో కరెంట్ కోతలు, పవర్ హాలీడేలు, కరెంట్ కోసం ధర్నాలు, సబ్‌స్టేషన్ల ముట్టడి, రాస్తారోకోలు 2014 కు పూర్వం నిత్యకృత్యాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అకుంఠిత దీక్షతో కరెంట్ నిరంతరాయంగా వెలుగులు పంచుతున్నది.మండు వేసవిలో సైతం అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ గత పాలనలో రైతులు దశాబ్దాల తరబడి కరెంటు కష్టాలు అనుభవించారు.రోజుకు కనీసం 3 లేదా 4 గంటల కరెంటు కూడా రాకపోయేది.దీంతో పంటలు ఎండిపోయి రైతులు విపరీతంగా నష్టపోయేవారు. వచ్చే కరెంటు కూడా లో ఓల్టేజిది కావడంతో మోటార్లు కాలిపోయేవి.ట్రాన్స్ ఫార్మర్లు పేలిపోయేవి. వాటి మరమ్మతుల కోసం రైతులు తిరిగి ఖర్చులు పెట్టుకోవాల్సి వచ్చేది.ఇప్పుడు తెలంగాణ రైతులకు కరెంటు లేక నీళ్ళు ఆగిపోతాయనే దిగులు లేదు.మోటర్ కాలిపోతదన్న భయం లేదు.ఎలాంటి షరతులు లేకుండా దేశంలోనే 24 గంటలపాటు వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఈ. శివరాం, ఏ.ఈ మల్లయ్య, ఎంపీపీ కొండా శంకర్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు,విద్యుత్ ఉద్యోగులు, అన్ని విభాగాల ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఆక్రమణలు తొలగింపు..!

**- లక్కీడ్రా అర్హులకు కేటాయింపు..**

**- సమస్య పరిష్కారంలో రెవిన్యూ పోలీస్ శాఖ కష్టాలు..**







**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీ. భీమ్లా తండాలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను స్థానికేతరులు ఆక్రమించుకున్న సమస్య గత 16 రోజులుగా లక్కీ డ్రలో అదృష్టం వరించిన లబ్ధిదారుల ఆందోళన తీవ్ర రూపం దాల్చి, ఎంపీపీ ఇంటి ముట్టడి, మరియు స్థానిక సర్పంచ్ ఇంటిముందు డబుల్ బెడ్రూమ్ బాధితులు పురుగుమందు డాబ్బలతో నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భూక్యా జెమిలీ. అనే మహిళలు పురుగుమందు తాగగా, స్థానికులు వెంటనే 108కు ఫోన్ చేసి మహిళలను జూలూరుపాడు ప్రభుత్వఆసుపత్రికి తరలించారు వైద్యం అందజేసారు. విషయం తెలుసుకున్న స్థానిక సీఐ వసంత్ కుమార్. మిగిలిన బాధితులను జూలూరుపాడు మండల తహసిల్దార్ కార్యాలయానికి పిలిపించి.డబల్ బెడ్రూమ్ పై విచారణ చేపట్టారు ఐదు రోజులలో సమస్యను పరిష్కరిస్తామని, తహసిల్దార్ శారద హామీ ఇవ్వడంతో బాధితులు వెనుతిరిగారు, బాధితులకు ఇచ్చిన హామీ ప్రకారం, తహసిల్దార్ శారద, మరియు పోలీస్ సిబ్బంది కలిసి డబుల్ బెడ్ రూమ్, ఆక్రమణదారులపై ప్రత్యేక విచారణ జరిపి, అనర్హులను తక్షణమే డబుల్ ఇంటి నుండి కాళీ చేపించి, అర్హులైన గిరిజనులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించి సమస్య పరిష్కార మార్గంలో సోమవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు, తహసిల్దార్ మరియు జూలూరుపాడు ఎస్ఐ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎంతో శ్రమించి సమస్య పరిష్కార మార్గం చూపించారు, డబుల్ ఆక్రమణలకు పాల్పడ్డ వారిని ఇళ్ల నుండి కాళీ చేపించడానికి స్థానిక పోలీసులు మరియు రెవెన్యూ అధికారులు ఎంతో శ్రమించారు.

## క్షయ వ్యాధిగ్రస్థులకు చేయుత నివ్వండి






**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** చికిత్స పొందుతున్న క్షయ వ్యాధిగ్రస్తులు వైద్యసిబ్బంది సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలని రంగారెడ్డి జిల్లా క్షయ నియంత్రణధికారి డాక్టర్. అరుణకుమారి పిలుపునిచ్చారు. సోమవారం నాడు శంషాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలోజరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో త్రినేత్ర ఫౌండేషన్ ఆద్వర్యంలో 50 మంది క్షయ పౌష్టకాహర సరకుల పంపిణి కార్యక్రమంలో పాల్గోన్న డాక్టర్. అరుణకుమారి మాట్లాడుతు క్షయ వ్యాధిగ్రస్తులకు చేయుత నందించాలని కోరారు. క్షయ వ్యాధి సోకేందుకు ప్రత్యేక కారణాలేవి లేవని,ఈ వ్యాది ఒక తీవ్ర అంటు వ్యాధవటంతో వయస్సుతో సంభందం లేకుండా సోకుతుందని తెలిపారు.వ్యాధి సోకిన వారు భయపడాల్సిన అవసరం లేదని క్రమం తప్పక మందులు వాడిచో వ్యాధి నుండి పూర్తిగా స్వస్థత పోందవచ్చని సూచించారు. వ్యాధి సోకిన వారి పూర్తి స్థాయి జాగ్రత్తలు పాటించడం వల్ల వ్యాధి నుండి వేరొకరిని రక్షించిన వారవుతారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సూచించిన మందులను వాడుతు మాస్కును వాడాలని, తరచుగా చేతులను శుభ్రపరుచుకోవాలి అలాగే ఆరోగ్యకరమైన పౌష్టికాహం తీసుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులు మంచి బలమైన పౌష్టికాహారం తీసుకోవాలని ఇందుకు గాను దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో త్రినేత్ర పౌండేషన్ ప్రతినిధి పరమేశ్వరి, ల్యాబ్ సూపర్ వైజర్.మహ్మద్ రహీం, యస్టిఎస్.లు నరేశ్ కుమార్,అర్చనా, ఎల్ టి ప్రసన్న, ఎచ్.వి.కిరణ్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఉజ్వల భవిష్యత్తు



**కోయిలకొండ (ప్రశ్న న్యూస్)** నేడు చదువును కొనడం మారుమూల గ్రామాల్లోని పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బి.రామోషన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమ సందర్బంగా చీక్రాపల్లి తాండలో పర్యటించిన సందర్బంగా ఆయన మాట్లాడుతు నేడు కార్పోరేట్ పాఠశాలలతో పోటీ పడుతు విద్యా ప్రమాణాలకు అనుగుణంగా పని చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెంది విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా సకల సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

ప్రతి తల్లితండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుపై ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. బడిబాట కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల పనితీరు, సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహణ కల్పించి చైతన్యపరుస్తు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే లక్ష్యంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పాఠశాల హస్టళ్ళలలో బాలురతో పాటు బాలికలు చేరుటకు ప్రాముఖ్యత ఇచ్చి బడిలో చేర్పించడంతో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలతో పాటు, ఉచితంగా నోట్ బుక్స్, రెండు జతల యూనిఫాం దుస్తులు, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ - రెగ్యులర్ హెల్త్ చెకప్ లు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనము, ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనార్టీ, విధ్యార్థులకు స్కాలర్ షిప్ ల సదుపాయం ఉన్నట్లు తెలిపారు. అలాగే తమ పాఠశాలలో చేరే విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించేందుకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు కిషన్, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పించాలి

**-మంచినీరు, మరుగుదొడ్లు గగనం**

**-సీపీఐ నిరసన**

**-ఆర్ఎంఓకు వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఐ నాయకులు**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గూడూరు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి నందు, మెరుగైన వైద్యం అందించాలని, తాగునీరు మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ఎంఓకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ గూడూరు వంద పడకల ఆస్పత్రి గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఆస్పత్రిలో రోగులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికార యంత్రాంగం, ప్రభుత్వ పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఆస్పత్రిలో కొన్ని గదులు శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడి పోతున్నాయన్నారు. మంచినీరు బయట నుండి తెచ్చుకోవాల్సిన దుస్థితి రోగులకు నెలకొందన్నారు. మరుగుదొడ్లు లేవన్నారు. వెంటనే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ మాట్లాడుతూ గూడూరులో దాతలకు కొదవ లేదన్నారు. వాటర్ ప్లాంట్ నిర్మించినా సద్వినియోగం చేసుకోక రోగులు దాహంతో అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా



ప్రయోజనం లేదన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య మాట్లాడుతూ గూడూరు ఏరియా ఆస్పత్రిలో స్త్రీ, పురుషులకు ఒకే మరుగుదొడ్డి ఉందన్నారు. నెలల తరబడి మరమ్మతులు చేపట్టక ఆడ, మగ ఒకే గదిలో మూత్ర పరీక్షల శాంపిల్స్ ను తీసుకోవాల్సిన దుస్థితి నెలకొని ఉందన్నారు. ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి సేక్. జమాలుల్లా మాట్లాడుతూ గత పదేళ్లుగా ఏరియా ఆస్పత్రి మూత్ర సేకరణ గదికి గొళ్లెం ఏర్పాటు చేయలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఒకరు టాయిలెట్ లోకి వెళితే మరొకరు తలుపు తెరుచుకోకుండా పట్టుకుని నిలబడాల్సిన దుస్థిని నెలకొనడం దారుణమన్నారు. లక్షల రూపాయలు జీతాలు తీసుకునే వైద్యాధికారులు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏమైందని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి వైద్యాధికారుల టాయిలెట్స్ కు ఉంటే స్పందించకుండా ఉంటారా అని ప్రశ్నించారు. సుదూర ప్రాంతాల నుండి ఉచిత వైద్యం కోసం వచ్చే పేద రోగులకు మంచినీరు కూడా అందుబాటులో లేక బయట కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితిలోకి వంద పడకల ఆస్పత్రిని నెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాలలో రోగులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పించని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం ఆయా సమస్యలతో కూడిన అర్జీని ఆర్ఎంఓకు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐటీయూసీ నియౌజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి ఏపీ స్టేట్ డిప్యూటీ సెక్రటరీ షేక్. జమాలుల్లా, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## 'గొట్టి గాడు" గ్రామ దళితులకు న్యాయం చేసిన గూడూరు ఆర్డీవో.యం.కిరణ్ కుమార్



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)**తిరుపతి జిల్లా బాలయ పల్లి మండలం లోని "గొట్టి కాడు" గ్రామ దళితులకు సంబంధించిన భూమిని, అదే గ్రామానికి చెందిన గ్రామ పెత్తందారులు ఆక్రమించుకొని, మాది అంటూ దళితులను బెదిరించడం వాళ్ల మీద తిరగబడడం జరుగుతూ ఉంది. గత 30 సంవత్సరాల దళితుల ఆధీనంలో ఉన్న భూమి, మాది అంటూ గ్రామ దళితులు సాగు చేసుకుంటూ వస్తున్నారు. పెత్తందారులు, కి ఆ భూమిపై కన్ను పడడంతో ఆ భూమి మాకు చెందినదని, దళితులను బెదిరించడం, మీరేం చేసుకుంటారో చేసుకోండి. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి, అని బెదిరించడం జరుగుతూ ఉండడంతో,వాళ్లు దిక్కుతోచని పరిస్థితుల్లో గూడూరు డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం మరియు, కెవిపిఎస్ నాయకులను ఆశ్రయించి, వారి సమస్యలను చెప్పుకోవడంతో వెంటనే స్పందించిన నాయకులు గూడూరు ఆర్డీవో ఎం.కిరణ్ కుమార్ ని పై సమస్యలతో స్పందన కార్యక్రమంలో కలవగా వెంటనే ఆయన స్పందించి, బాలయపల్లి ఎమ్మార్వో కి ఫోన్ లో సమాచారం ఇవ్వడం, పై సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించి నాకు రిపోర్టు పంపవలసిందిగా ఆదేశాలు జారీ చేయడంతో, సదరు బాలయపల్లి ఎమ్మార్వో వెంటనే స్పందించి, ఆ భూముల్లోకి వెళ్లి సర్వే నిర్వహించి ఆ భూములు దళితులకు చెందిన గా తెలియజేయడం జరిగింది. ఆ భూములు దళితులకు అప్పజెప్పడంతో వారు సోమవారం స్పందన కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో ని కలిసి వారికి కృతజ్ఞతలు తెలిపి, సన్మానం చేయడం జరిగింది. పేదల పక్షాన ఉన్న ఆర్డీవో కి వారు ఈ జన్మలో మీ రుణము తీర్చుకోలేము సార్ అంటూ వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బాలాయపల్లి మండల కార్యదర్శి గజ్జల రాజగోపాల్ రైతులు తైదు పాటి వసంత కుమార్, తైదు పాటి రమేష్, కందాటి జయమ్మ, క%శీ%దాటి కాంతారావు, తైదు పాటి సుజాత, తైదు పాటి రాజేశ్వరి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆక్సిడెంట్ లో మృతిచెందిన మహిళకు నివాళులు అర్పించిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)**రామగుండం కార్పోరేషన్ పరిధిలోని 20వ డివిజన్ మల్యాలపల్లి గ్రామానికి చెందినకత్తెరమల్ల క్రాంతి నీహారిక దంపతులు తమ మోటారు సైకిలుపై ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డులోని మీ సేవా కేంద్రానికి వెళ్లి పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో కాకతీయ నగర్ వద్ద వారి మోటార్ సైకిలును వెనుక నుండి గుర్తు తెలియని వాహనం డీకొట్టగా, విపరీతమైన గాయాలు కాగా గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళ్ళే మార్గమధ్యంలోనేనీహారిక చనిపోగా, విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి నీహారిక మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఇలాంటి ఘటన జరుగడం చాలా బాధాకరమని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.వారితో పాటు నాయకులు ఫకృద్దీన్, మాజీ ఎం.పీ.పీ ఉరిమెట్ల రాజలింగం, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, రామగుండం పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శిరిషెట్టి సతీష్, నాయకులు మడ్డి తిరుపతి గౌడ్,బరుపాటి శ్రీనివాస్, శ్రీకాంత్, ధూళికట్ట సతీష్, గాదె సుధాకర్, అరుణ్, ఆశ్రఫ్ లతో పాటు తదితరులున్నారు.

## కుటుంబాల్లో ఆనందం నింపుతున్న ఊరి ఉత్సవాలు

## పండుగ వాతావరణంలో జరుపుకోవడం అభినందనీయం

**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



**పెద్దపల్లి( ప్రశ్న న్యూస్)** ఉమ్మడి రాష్ట్రంలో కనుమరుగైన మన సంస్కృతి సంప్రదాయాలకు స్వరాష్ట్రంలో గౌరవం దక్కుతోందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.మంథని నియోజకవర్గం, ముత్తారం మండలం సీతంపల్లి గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి సమేత బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాల్లో ఆయన పాల్గొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మన సంస్కృతి సంప్రదాయాలకు గుర్తింపు ఉండేది కాదని, కర్రతో చేసిన బొడ్రాయిలను మాత్రమే ప్రతిష్టించుకునే వారని ఆయన గుర్తు చేశారు. ఈనాడు ప్రత్యేక రాష్ట్రంలో ఊరూరా పాలరాతితో బొడ్రాయి, భూలక్ష్మి సమేత విగ్రహాలను అంగరంగ వైభవంగా ప్రతిష్టించుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామాల్లో నిర్వహించుకునే ఊరి ఉత్సవాలు ప్రతి కుటుంబంలో ఆనందం నింపుతోందని, ఎక్కడెక్కడో ఉండే ఇంటి ఆడబిడ్డలు ఈ ఉత్సవాల ద్వారా కలుసుకుంటున్నారని, గతంలో దసరా పండుగకు మాత్రమే ఆడబిడ్డలు వచ్చేవారని ఆయన తెలిపారు. గ్రామప్రజలంతా కలిసిమెలిసి ఐక్యతతో ఊరి ఉత్సవాలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. గ్రామదేవతల దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా వేడుకున్నారు.

# విద్యుత్ విజయోత్సవ సభ పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.



**పెద్దపల్లి( ప్రశ్న న్యూస్)**రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం గోదావరిఖనిలోని లక్ష్మీ నరసింహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విద్యుత్ విజయోత్సవం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి పాల్గొన్నారు. విద్యుత్ విజయోత్సవాలను జిల్లా కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యే , రామగుండం మేయర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో సాధించిన అపూర్వమైన విజయాలను వివరిస్తూ రూపొందించిన బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో గత పరిస్థితులకు , ప్రస్తుతానికి చాలా అద్భుతమైన మార్పులను చూసామని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్యుత్ వ్యవస్థను భావించి అన్ని వర్గాల వారికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నదని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో సాధించిన విజయాల కారణంగా ప్రతి ఒక్కరి జీవితంలో సానుకూల మార్పులు వచ్చాయని, 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందించడం వల్ల రైతులు రెండు పంటలను పండించుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. గతంలో పవర్ హాలిడే లతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు అనేక ఇబ్బందులు పడ్డాయని, ప్రస్తుతం నిరంతర విద్యుత్తుతో మూడు షిఫ్టులలో పని చేస్తున్నాయని రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు మరోసారి విధి నిర్వహణ పట్ల మరోసారి పునరింకితం కావాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి చిన్న ఫిర్యాదు పై ఎప్పటికప్పుడు స్పందించి అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ కోరారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, 14 సంవత్సరాల పాటు సీఎం కేసీఆర్ నిరంతరం ఉద్యమించి శాంతియుతంగా ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమాన్ని కొనసాగించారని, మనందరి ఆకాంక్షల మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తీవ్ర విద్యుత్ సంక్షోభం వస్తుందనే అనుమానాలను విద్యుత్ శాఖ పటాపంచలు చేసిందని అన్నారు.అనంతరం విద్యుత్ శాఖలో మంచి పనితీరు కనబరిచిన టిఎస్ ఎన్పీడీసీఎల్ అంతర్గాం సబ్ ఇంజనీర్ నేహా జబిన్, గోదావరిఖని జూనియర్ అకౌంట్ అధికారి అర్చన లకు ప్రశంసా పత్రాలు అందించారు.ప్రభుత్వ చిత్తశుద్ధి, విద్యుత్ శాఖ పనితీరుతో ఊహకందని అద్భుత ప్రగతి సాధించాం:తెలంగాణ ప్రాంతంలో విద్యుత్ వినియోగానికి సరిపడా ఉత్పత్తి లేదని, చీకటి మయం అవుతుందని అపోహల నేపథ్యంలో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగం ఎవరి ఊహలకు అందని రీతిలో అద్భుత విజయాలను సాధించింది. వ్యవసాయనికి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఎస్సీ, ఎస్టీ లకు 101 యూనిట్ల వరకు, నాయి బ్రాహ్మణ రజకులకు 250 యూనిట్ల వరకు విద్యుత్ సరఫరా, పౌల్ట్రీ పరిశ్రమ, పవర్ లూమ్స్, స్పిన్నింగ్ మిల్స్ మొదలగు సబ్సిడీలు కలిపి రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాలలో విద్యుత్ సంస్థలకు 50 వేల కోట్లకు పైగా రాయితీ నిధులను విడుదల చేసింది.

మానవ అభివృద్ధిలో కీలకమైన కొలమానం తలసరి విద్యుత్ వినియోగం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా 2014 లో 1196 యూనిట్లుగా ఉన్న తలసరి విద్యుత్ వినియోగం నేడు 2140 యూనిట్ల కు చేరుకుంది, ప్రస్తుతం జాతీయ తలసరి విద్యుత్ వినియోగం 1255 యూనిట్ల కంటే తెలంగాణ 71 శాతం అధికంగా నమోదు చేయడం మనందరికీ గర్వకారణం. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, డీఈ కన్స్ట్రక్షన్ రామచందర్ రావు, డీఈ ఎం.ఆర్.టి బాలయ్య, ఏడీఈ రామగుండం డి.రాజ్ కుమార్, ఏడీ గోదావరి ఖని కే.శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈలు, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి కొండపైన రామలింగేశ్వర స్వామి వారి శివాలయంలో ప్రత్యేక పూజలు.



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)**యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి 8 గంటల 15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానానికి మూడు బ్యాటరీ వాహనాలను విరాళంగా అందజేసిన ఎస్బీఐ బ్యాంక్







**యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్)**యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి బ్యాటరీతో నడిచే మూడు వాహనాలను విరాళంగా అందజేశారు ఎస్బీఐ బ్యాంక్ అధికారులు ఒక్కో వాహనం ఏడు లక్షల విలువ చేసే మూడు వాహనాలను ఆలయ అధికారులకు అందజేశారు. బ్యాంక్ అధికారులు అందజేసిన వాహనాలకు పూజలు నిర్వహించి భక్తులకు వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. వాహనాలకు చేసిన పూజలో బ్యాంక్ అధికారులతో పాటు ఆలయ ఈఓ ఆలయ అధికారులు పాల్గొన్నారు.ఎస్బీఐ బ్యాంక్ సౌజన్యం భక్తుల కోసం తెచ్చిన బ్యాటరీ వాహనాలను ఆలయ వీధుల్లో నడిపించారు.

# ఆనంపై దాడిని ఖండించిన టీడీపీ

**విజయవాడ :** ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే దాడులకు పాల్పడడం అనాగరికం, అప్రజాస్వామికం అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ సైకో చర్యలకు సమాధికట్టే రోజు దగ్గరలోనే ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి, సీనియర్ నాయకులు ఆనం వెంకట రమణారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. జగన్ తీరు చూస్తుంటే.. జర్మనీలో నాజీల దురాగతాలను కళ్లకు కడుతుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విమర్శించడం నేరమా అని ఫైర్ అయ్యారు. ఎంతసేపూ ప్రశ్నించిన వారిని వేధించడం, అణచివేయడమే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోందని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు అవుతుందా అని హైకోర్టు పదే పదే ప్రశ్నించడం చూస్తుంటేనే... రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్తితి ఎంత దారుణంగా ఉందో అర్ధం అవుతుందని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. జగన్ తాత, తండ్రి వారసత్వ ఫ్యాక్షన్ రాజకీయాలను, దౌర్జన్యాలను, దోపిడి విధానాన్ని కొనసాగిస్తూ.. రాష్ట్రాన్ని నేరగాళ్లకు అడ్డాగా మార్చారన్నారు. జగన్ మోహన్ రెడ్డి సాధిస్తున్న దమనకాండకు ముగింపు పలికే రోజు దగ్గర్లోనే ఉందని.. దాడి చేసిన నింధితులను వెంటనే అరెస్ట్ చేసి, ఆనంకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాట్లు వెల్లడించారు. టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు వివరించారు. వైసీపీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతున్నారన్న కక్షతోనే దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సీఎం జగన్ రెడ్డి అండతో రాష్ట్రంలో వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయన్నారు

. పట్ట పగలు ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడడం జగన్ రెడ్డి రౌడీ పాలనకు నిదర్శనం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులతో మమ్మల్ని భయ పెట్టాలనుకోవడం జగన్ రెడ్డి పగటి కల అన్నారు. తమపై ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన నిలబడతామన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో కొట్లాడుతామని వివరించారు ఆనంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డిపై నెల్లూరులో దాడి జరిగింది. నెల్లూరు బీబీనగర్ సమీపంలో టీడీపీ నేత కిలారి వెంకటస్వామి నాయుడు నివాసం వద్ద ఆనం వెంకట రమణారెడ్డి ఉండగా 8 మంది దుండగులు ఆయనపై దాడి చేసినట్టు తెలుస్తోంది. ఆనంపై దాడి చేస్తున్న వారిని అక్కడే ఉన్న టీడీపీ నేతలు అడ్డుకున్నారు. దీంతో వారు రెండు వాహనాలను అక్కడే వదిలి పారిపోయారు. కర్రలు, మారణాయుధాలతో సహా దుండగులు అపార్ట్ మెంట్ దగ్గరకు వాహనాల్లో వచ్చారని తెలుస్తోంది. అపార్ట్ మెంట్ వాసులంతా కేకలు వేయడంతో దాడి చేయడానికి వచ్చినవారు పారిపోయారు. దాడికి ప్రయత్నించింది వైసీపీ నాయకులేనంటూ ఆరోపణలు వినపడుతున్నాయి. ఆనం వెంకట రమణారెడ్డి టీడీపీ వాయిస్ బలంగా వినిపిస్తున్నారని, అందుకే ఆయనపై దాడికి పాల్పడ్డారని అంటున్నారు ఆ పార్టీ నేతలు. వైసీపీ నాయకులే వారి అనుచరులతో ఈ పని చేయించారని చెప్పారు. దుండగులు వాడిన రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని వివరాలు ఆరా తీస్తున్నారు.

## టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో మాజీ ఎంపీటీసీ కుమార్తె పేరు

**హైదరాబాద్ :** టీఎస్పీఎస్సీ పేరప్ లీకేజీ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్న విద్యుత్ శాఖ డీఈ రమేష్ రెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే నిందితుడు షాకింగ్ విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. డీఈ రమేష్ ద్వారా ఓ మాజీ ఎంపీటీసీ కూతురు కూడా ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్ పరీక్ష రాసినట్లు వెల్లడి అయింది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో దర్యాప్తు వేగాన్ని పెంచిన సిట్ అధికారులు ఇటీవల వరంగల్ జిల్లా విద్యుత్ శాఖలో డీఈగా పని చేస్తున్న రమేష్ ను అరెస్ట్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే విచారణలో ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్, డీఏఓ పరీక్షల ప్రశ్నాపత్రాలను 40 మందికి ఇవ్వడంతోపాటు హైటెక్ పద్ధతిలో మాస్ కాపీయింగ్ చేయించినట్లు తేలింది. ఈ క్రమంలోనే డీఈ రమేష్ ను విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ అధికారులు నాంపల్లి కోర్టు అనుమతితో అతడిని ఆదివారం కస్టడీకి తీసుకున్నారు. విచారణలో కరీంనగర్ జిల్లా బొమ్మకల్ మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ కూతురు రమేష్ ద్వారా ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్ పరీక్ష రాసినట్లు తేలింది. శ్రీనివాస్ ను కిలిసిన రమేష్ 75 లక్షలకు ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడి అయింది. ఈక్రమంలోనే ఆ ఎంపీటీసీ కూతురు పరీక్ష రాయగా... ఎలక్ట్రానిక్ డివైజ్ ద్వారా ఆమెకు రమేష్ జవాబులు చేరవేసినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఎంపీటీసీతో పాటు ఆయన కూతురును కూడా విచారించేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు.మూడ్రోజుల క్రితమే ఎలక్ట్రానిక్ డివైజ్ వాడి టీఎస్ పీఎస్సీ ఎగ్జామ్ రాసిన ముగ్గుర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రశాంత్, మహేష్, నవీన్ అనే ముగ్గురు నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు. రమేష్ ద్వారా ఏఈఈ పేపర్ ను నిందితులు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ప్రత్యేక దర్యాప్తు టీమ్ (సామ) టీఎస్ పీఎస్సీ పేపర్ లీక్ కేసు దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే 45 మందిని అరెస్టు చేయగా, సోమవారం మరో ముగ్గురు నిందితుల్ని అరెస్ట్ చేశారు దాంతో ఖాఖాల ఖజీజూవతీ ఒవజీని కేసులో మొత్తం అరెస్టుల సంఖ్య 48కు చేరుకుంది. సోమవారం అరెస్టు అయిన వారిలో సైతం ఏఈఈ పేపర్ కొనుగోలు చేసిన వారే ఉన్నారు. ఆదివారం రమేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేయగా, అతడు రవి కిషోర్ నుంచి ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్ పేపర్లను కొనుగోలు చేసినట్లు విచారణలో అంగీకరించాడు. అయితే రమేష్ సైతం మరో 20 మందికి ఏఈఈ పేపర్ విక్రయించినట్లు చెప్పాడు. కోచింగ్ సెంటర్లో పరిచయమైన వారికి పేపర్ అమ్మినట్లు సిట్ అధికారులు వివరాలు సేకరించారు. రమేష్ ఇచ్చిన సమాచారంతో సోమవారం నాడు ప్రశాంత్, మహేష్, నవీన్ అనే ముగ్గురు నిందితుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు.

## టీడీపీ, బీజేపి పొత్తు ఊహాగానాలే

**హైదరాబాద్ :** తెలుగు దేశం పార్టీ, బీజేపీ పొత్తు పెట్టుకోబోతున్నాయంటూ వస్తున్న వార్తలన్నీ అవాస్తవం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. అవన్నీ గాలి వార్తలేనని తెలిపారు. అలాంటి వార్తలను ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం ఏమాత్రం లేదన్నారు. ఆదివారం వివిధ జిల్లాల నేతలతో బండి సంజయ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలను పూర్తి చేసుకున్న నేపథ్యంలో నెలాఖరు వరకు జరిగే మహాజరన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. గడప గడపకూ బీజేపీ పేరుతో.. మోదీ సర్కారు అందించిన అభివృద్ధి, సంక్షేమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలను టీడీపీ అధినేత చంద్రబాబు కలిస్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగామ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా ప్రజలు, ప్రతిపక్ష పార్టీలను కలవకుండా ప్రగతి భవన్ కే పరిమితమై తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టే నైజాం బీజేపీది కాదని అన్నారు. బీజేపీని దెబ్బ తీసేందుకు బీఆర్ఎస్ కాంగ్రెస్ మరికొన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయని బండి సంజయ్ చెప్పారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం, కమ్యూనిస్ట్ పార్టీలు అంతా ఏకమై పోటీ చేయనున్నాయని జోస్యం చెప్పారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పాలన పట్ల విసుగు చెందారని అన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో బీజేపీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా తామే గెలుస్తామని.. కేసీఆర్ గద్దె దిగడం ఖాయమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లారు. రెండు రోజులపాటు ఏపీ మాజీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగనుందని తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబు.. సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసానికి చేరుకున్నారు. అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాత్రి 8 గంటల సమయంలో మొదలైన ఈ సమావేశం దాదాపు 40 నిమిషాలపాటు కొనసాగింది. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై బీజేపీ పెద్దలతో చంద్రబాబు చర్చించారు.ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు కావడంతో పొత్తుల విషయంపై చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారని ఏపీలో చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికలు కూడా వచ్చే ఉండటంతో ఎన్డీఏలోకి కొత్త పార్టీలను ఆహ్వానించడంతో పాటు పాత మిత్రులను తమతో కలిసిరావాలని ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ సీఎం వైఎస్ జగన్ పలుమార్లు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రం పెద్దలను కలుస్తుంటారు. రాష్ట్రానికి సంబంధించిన నిధులు, విభజన సమస్యలు, రాజధాని, పోలవరం లాంటి అంశాలపై కేంద్ర మంత్రులతో పలుమార్లు ఢిల్లీలో భేటీ అయి జగన్ చర్చించారు. కానీ అధికారంలో లేని చంద్రబాబు ఢిల్లీ పర్యటన పొలిటికల్ అజెండా కోసమేనని ప్రచారం జరుగుతోంది.

## ప్రకాశంలో టీడీపీ వర్సెస్ వైసీపీ

**ఒంగోలు :** ప్రకాశం జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణం వివాదం అధికార ప్రతిపక్షం మధ్య అగ్గి రాజేసింది. టీడీపీ, వైసీపీ నేతల పోటాపోటీ కార్యక్రమాలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నాయుడుపాలెంలో ఉప్పునిప్పులా మారింది పరిస్థితి. టీడీపీ కొండపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి అక్రమాలకు పాల్పడ్డారని వైసీపీ నేతుల ఆరోపణలు చేశారు. దీనిపై మండిపడ్డ టీడీపీ నేతలు ఆరోపణలు నిరూపించాలని సవాల్ చేశారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య మాట యుద్ధం నడిచింది.

టీడీపీ ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి ఇంటి ముట్టడికి కొండపి వైసీపీ ఇన్‌ఛార్జ్ అశోక్‌బాబు యత్నించారు. ఆయనతోపాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయుడుపాలెంలోని స్వామి ఇంటికి బయల్దేరి వెళ్లారు. మార్గ మధ్యలోనే వారిని పోలీసులు అడ్డుకున్నారు. దానికి పోటీగా టీడీపీ లీడర్లు ఆందోళనలు చేపట్టారు. ఓవైపు వైసీపీ చర్యకు ప్రతిగానే టీడీపీ ప్రతిచర్యకు దిగడంతో నాయుడుపాలెంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనంతటికీ ఎమ్మెల్యే కారణమని చెప్పిన పోలీసులు వీరాంజనేయ స్వామి అరెస్టు చేశారు.

## చేపలు పట్టే జన్మహక్కు గంగపుత్రులదే

**- కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పారు**

**- గంగపుత్రుల కులవృత్తిని పంచడమేంటి**

**- గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంఘం అధ్యక్షులు తిరుపతి**



జగిత్యాల తర తరాలుగా,యుగయుగాలుగా చేపలు పట్టే జన్మహక్కు గంగపుత్ర గుండ్ల కులస్తులదని ఇదే మాటను ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా గంగపుత్రులకు తీరని అన్యాయం జరుగుతోందని గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి అన్నారు. సోమవారం దుబాయ్ లో ఆ సంఘ సభ్యులతో తిరుపతి సమావేశం నిర్వహించారు. ఆ తదుపరి జగిత్యాల ప్రెస్ క్లబ్ కు ప్రకటన పంపారు. ఇందులో చేపలు పట్టే జన్మహక్కు గంగపుత్ర గుండ్ల కులస్తులకే ఉందన్నారు. ఇదే మాటను ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారన్నారు. కానీ గంగపుత్రుల జన్మహక్కు లో ముదిరాజ్ లతో పంచుకోవడం బాధాకరమన్నారు. మత్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పదవిని పిట్టల రవీందర్ కు ఇవ్వడాన్ని గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ ఎస్ పార్టీలోని గంగపుత్రులకు ఎవరికి ఇచ్చినా సంతోషించే వారమని తిరుపతి పేర్కొన్నారు. ఇప్పటికైనా గంగపుత్రుల గుండ్ల కులస్తుల జన్మహక్కును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అప్పుడే గంగపుత్రులకు న్యాయం జరుగుతుందని తిరుపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోకల శంకర్,కార్యదర్శి బోరే ఇందయ్య గంగపుత్ర, కోశాధికారి సముద్రాల నరేష్, మేడి రమేష్, గుమ్మల శ్రీనివాస్,గౌరవ సలదారులు పల్లికొండ రాములు, బింగి రాజు,బోరే రాజన్న, హనుమంతుపల్లి అధ్యక్షులు బింగి పోషన్న, సభ్యులు కమలాకర్, రేకులపల్లి అధ్యక్షులు శేఖర్ కొంద్రు, పందిరి చంద్రయ్య పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు వెళ్ళే
# క్రీడాకారులకు ఆర్థిక సహాయం

**ఎమ్మిగనూరు** పట్టణంలో జాతీయస్థాయిలో ఫుట్ బాల్ అండర్-19 క్రీడా పోటీలకు వెళుతున్న నడవలయ్య, సిద్దార్థ లకు పట్టణానికి చెందిన తెదేపా నాయకుడు మాజీ కౌన్సిలర్ వాల్మీకి రామకృష్ణ నాయుడు ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మిగనూరు ఫుట్ బాల్ అసోసియేషన్ (వైఎఫ్ఏ) తరుపున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన క్రీడాకారులను అభినందించారు. ఈసందర్భంగా ×తెదేపా నాయకుడు వాల్మీకి రామకృష్ణ నాయుడు .మాట్లాడుతూ.. ఈ నెల 9, 10, 1,1 తేదీల్లో జరిగే ×మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగే పోటీలకు ఎన్నికవ్వడం హర్షణీయమన్నారు ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించి తోడ్పాటునివ్వాలని చెప్పారు. కార్యక్రమంలో కార్యక్రమంలో న్యాయవాదులు మురళీకృష్ణ, ప్రసాద్, శ్రీనివాసులు, కోచ్ మాబుసాబ్, సీనియర్ ఆటగాళ్లు ప్రసాద్, ఈరన్న, రాజ, లతీఫ్ తదితరులు హాజరయ్యారు.

# చెట్టుకు వందనం - ప్రకృతికి ప్రణామం

**నంద్యాల** రైల్వే స్టేనులో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం రైల్వే డాక్టర్ జ్యోత్స్న ప్రియ దర్శిని మరియు రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ రంగస్వామి బోయ మాట్లాడుతూ మానవుని చర్యల కారణంగా భూతాపం పెరిగిపోతోంది, దీనికి విరుగుడు చికిత్స కేవలం మొక్కలు నాటడం, పచ్చదనాన్ని పెంపొందించడం మాత్రమే అని అన్నారు.

పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్లోబల్ వార్మింగ్ తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవలసిందిగా పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి కనీసం మూడు మొక్కలను దత్తత తీసుకొని వాటిని సంరక్షించి వృక్షాలుగా తీర్చి దిద్దడం ద్వారా ప్రకృతి రుణం తీర్చుకోవాలి అని అన్నారు. అనంతరం వేప చెట్టుకు పూలదండను వేసి రైల్వే డాక్టర్ జ్యోత్స్న ప్రియ దర్శిని మరియు రైల్వే హెల్త్ ఇన్స్పెక్టర్ రంగస్వామి,సిబ్బంది పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో
# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**నంద్యాల :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ గారి చేతులమీదుగా పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో స్పందన కార్యక్రమం అనంతరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ప్యాట్రన్ మెంబర్ రెంటాల చేతన్ ఆదిత్య సహకారంతో పర్యావరణ దినోత్సవం సందర్భంగా దాదాపు150 మంది జిల్లా అధికారులకు కలెక్టర్ గారి చేతుల మీదుగా సీడ్ బాల్స్ , సీడ్ పెన్సు పంపిణీ చేసి పర్యావరణ దినోత్సవ యొక్క ఆవశ్యకతను వివరించి, వీటి ద్వారా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను పెంచాలని తెలియజేయడం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి రామ్మోహన్, జెడ్పి సీఈవో సుబ్బారెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, తేలకపల్లి చైతన్య తదితరులు పాల్గొన్నారు×ఈ సందర్భంగా రెంటాల చేతన ఆదిత్య మాట్లాడుతూ సీడ్ బాల్స్ మనము ఎక్కడైనా బయటి ప్రదేశాలలో వెళ్లేటప్పుడు విసిరేస్తే అక్కడ ఇందులో ఉండే విత్తనం ద్వారా మొక్కగా ఎదిగి పెద్ద వృక్షం అవుతుందన్నారు. అలాగే సీడ్ పెన్నులను వాడిన తర్వాత మన పెరట్లో కుండీలలో పెన్ను నాటడం ద్వారా పెరటి మొక్కలుగా ఎదుగుతాయని వీటిని వినియోగించే విధానంపై అధికారులకు వివరించారు.

# నిండిన మూసి ప్రాజెక్టు..
# దిగువ ప్రాంతానికి నీరు విడుదల

**నల్గొండ** మూసి ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో మూడో గేట్లు 6 ఇంచుల మేరకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు .లోతట్టు ప్రాంతాలను ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం మూసి ప్రాజెక్టు: పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు ప్రస్తుత నీటిమట్టం 644.55 అడుగులు వుంది. ఇన్ ఫ్లో 242.90 క్యూసెక్కులు. అవుట్ ఫ్లో 88.17 క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 4.46 టీఎంసీలు ప్రస్తుత నీటి సామర్థ్యం 4.34 ఎంసీలు నమోదయింది. ఈ మూసి ప్రాజెక్టుకు హైదరాబాదులో కురుస్తున్న వర్షాల మూలంగా నిరంతరం భారీగా వరద నీరు చేరుకుంటుంది. 330 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి మౌఖిక ఆదేశాల మేరకు మూడో గేటును సుమారు 11 గంటలకు ఉదయం ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలామని మూసి ప్రాజెక్ట్ అధికారులు తెలియజేశారు..

# వైభవంగా గిరిప్రదర్శన

**ఇంద్రకీలాద్రి** పౌర్ణమి సందర్భముగా ఉదయం లోకకళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సు కొరకు మరియు ధర్మప్రచారం నిమిత్తం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం(ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లకు ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు కొబ్బరి కాయ కొట్టి కార్యక్రమంను ప్రారంభించారు.గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రు బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా ఆలయమునకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు భక్తులు ప్రచార రథము లో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్ధలతో పూలు, పండ్లు, కొబ్బరికాయ లు సమర్పించి, పూజలు చేసి, అమ్మవారిని, స్వామి వారిని ప్రార్ధించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని ప్రతీతి. అనంతరం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ ప్రారంభించినప్పటి నుండి ఈరోజు 5 వ సారి గిరిప్రదక్షిణ అని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సంక్షేమం కొరకు పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరిగినదని, గిరి ప్రదక్షిణలో పాల్గొనడం అందరికీ సంతోషంగా ఉన్నదని తెలిపారు. రాబోవు గిరి ప్రదక్షిణల యందు భక్తులు మరింతగా పాల్గొని శ్రీ అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరి ఉన్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ఈరోజు పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండి భక్తులు గిరిప్రదక్షిణ యందు పాల్గొనటం జరిగినదని, ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ప్రారంభించినప్పటి 5 వ సారి ఈరోజు నిర్వహించడం జరిగినదని, గిరి ప్రదక్షిణ కార్యక్రమం నందు భక్తులు ప్రతి నెల విశేషంగా పాల్గొంటున్నారని, రాబోవు గిరి ప్రదక్షిణల యందు భక్తులు మరింతగా పాల్గొని శ్రీ అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరి ఉన్నారు. ఈ కార్యక్రమం నందు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, చింకా శ్రీనివాస రావు, బచ్చు మాధవీకృష్ణ, ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మవైదిక సిబ్బంది, వేద పండితులు, కార్యనిర్వాహక ఇంజినీర్ ఎల్ రమాదేవి, సహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్ రమేష్, అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ వారు మరియు భక్తులు విశేషముగా పాల్గొన్నారు.

# రైలు ప్రమాద మృతులకు విశాఖలో
## ఏఐఎస్ఎఫ్ సభ్యుల ఘన నివాళి

**విశాఖపట్నం** ఒడిస్సాలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి విశా ఖలో ఏఐఎస్ఎఫ్ సభ్యులు నివాళి అర్పించారు.రైల్వే శాఖకు సాంకేతికం గా అభివృద్ధి చేస్తున్నామని అధికారు లు చెబుతుంటే జరుగుతున్న ప్రమా దాలకు ఎవరు భాద్యులంటూ ఏఐ ఎస్ఎఫ్ సభ్యులు ప్రశ్నించారు.

రైల్వే స్టేషన్ వద్ద కొవ్వొత్తులతో నివాళి అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రమాదంలో గాయ పడిన క్షతగాత్రులు కొలుకోవాలని ఆకాక్షించారు. కేంద్రప్రభుత్వం, రైల్వే శాఖలో,రైల్వే ప్రమాద నిరోధక వ్యవస్థ ద్వారా 2022లో సుమారు 400 కోట్లు ఖర్చుపెట్టి కవచ్ వ్యవస్థ ఆటోమెటిక్ బ్రేక్ సిస్టమ్ ను అందుబాటులోకి తీసు కొచ్చినా ప్రమాదాలు అరికట్టలేకపోతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేలా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం విఫలమైందని,ఈ ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి భాద్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.

# సీఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు

**పోలవరం :** పోలవరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటుచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి పోలీసు అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విచ్చేస్తున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆదివారం జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. 6వ తేదీ ఉదయం 10. 20 ని.లకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో పోలవరం ప్రాజెక్ట్ సైట్ కు చేరుకుంటారని, ప్రజాప్రతినిధులను కలుసుకున్న అనంతరం, ఎగువ కాఫర్ డ్యామ్, దిగువ కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్, ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ లో పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ లోని సమావేశపు హాలుకు చేరుకొని, అధికారులు, ఇంజినీర్లతో ముఖ్యమంత్రి సమీక్షిస్తారన్నారు. ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ పనులు పరిశీలించే ప్రాంతాలలో ప్రాజెక్ట్ నిర్మాణ పనుల ప్రగతికి సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయాలనీ జలవనరుల శాఖ అధికారులను జేసీ ఆదేశించారు. ముఖ్యమంత్రివర్యులు కార్యక్రమాలు పాల్గొనే ప్రదేశాలలో బారికేడ్లు ఏర్పాటు చేయాలనీ, వేసవి దృష్ట్యా ఆయా ప్రదేశాలలో టెంట్లు, తాగునీరు సౌకర్యాలు ఏర్పాటుచేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనీ, ప్రముఖులు కూర్చునేందుకు వీలుగా టెంట్లు ఏర్పాటుచేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలలో విస్తృతమైన బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, అసిస్టెంట్ కలెక్టర్ లు అపూర్వ భరత్ , శ్రీపూజ, ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ సుధాకరబాబు, ఆర్డీఓ లు కె. పెంచెల్ కిశోర్, ఝాన్సీరాణి, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్, తహసీల్దార్ సుమతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భట్టికి గిరిజన మహిళల ఘనస్వాగతం



**అచ్చంపేట** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 81వ రోజు సోమవారం అచ్చంపేట నియోజకవర్గ గ్రామానికి చేరుకున్న సందర్భంగా లంబాడ మహిళలు తమ బంజారా నృత్యాలతో ఆటలు ఆడుతూ.. పాటలు పాడుతూ.. గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పారు గ్రామంలోని గిరిజనుల ఆరాధ్య దేవమైన ముత్యాలమ్మ ఆలయంలో భట్టి విక్రమార్క, మల్లు రవి గారలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొర్ర శంకర్, కేతావత్తు హనుమంతు నాయక్, బద్రు తదితరులు తమ ఇండ్లకు కరెంటు కనెక్షన్ ఇచ్చి గత ఐదు సంవత్సరాలుగా మీటర్లు బిగించలేదని, కానీ ప్రతి మూడు నెలలకు ఒకసారి 10 నుంచి 12 వేల రూపాయల వరకు కరెంటు బిల్లు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉండే రెండు బల్బులు ఒక ఫ్యానుకు ఇంత బిల్లు వేస్తే మేము ఎట్లా కట్టాలి? మేము ఎట్లా బతకాలని? బోరున విలపించారు. కేతవతు హనుమంతు నాయక్, కొర్ర శంకర్ ఇద్దరు వారి ఇండ్లకు భట్టి విక్రమార్కని తీసుకువెళ్లి వాళ్ళు వాడుతున్న కరెంటు బల్బులు, ఫ్యాన్లను చూపించారు. మమ్మల్ని కరెంటు అధికారులు చాలా దోపిడీ చేస్తున్నారని ఇది కాకుండా విజిలెన్స్ దారుల పేరిట వచ్చి మీటర్ లేదంటూ భారీ మొత్తంలో ఫైన్లు వేస్తున్నారని మొరపెట్టుకున్నారు. కరెంట్ ఉన్నతాధికారులతో మాట్లాడి మా సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. తప్పనిసరిగా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుంటే ఎస్సీ ఎస్టీలకు వంద ఇంట్లలోపు ఉచిత కరెంటు వస్తుందని వారికి భట్టి విక్రమార్క వివరించారు.

# విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది కృషి తోనే 24 గంటల విద్యుత్ సరఫరా

## - మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్** విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది కృషి తోనే 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు దశాబ్ది ఉత్సవాల లో భాగంగా మారేడ్ పల్లి లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అరకొర విద్యుత్ సరఫరా తో ప్రజలకు అవస్థలు తప్పలేదు. వేసవి వచ్చిందంటే విద్యుత్ కోసం ధర్నాలు, రాస్తారోకో లు జరిగేవి. తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ తో 24 గంటల విద్యుత్ సరఫరా సాధ్యమైనది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లో కూడా 24 గంటల విద్యుత్ లేదని అన్నారు.

# వృద్ధురాలి దారుణ హత్య



**రంగారెడ్డి** రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధి హయత్ నగర్ లో దారుణం జరిగింది. ఆదివారం రాత్రి హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని తొర్రూరు గ్రామంలో దోపిడీ దొంగల ముఠా హల్చల్ చేసింది. ఒక ఇంట్లో వృద్ధురాలు సత్యమ్మను చంపివేసింది. సత్యమ్మ ను హత్య చేసి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లింది.

# సూరారం పోలీసు స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**రంగారెడ్డి** సైబరాబాద్ పరిధి మేడ్చల్ జోన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన సూరారం పోలీస్ స్టేషన్ను మంత్రి మల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే వివేక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పోలీస్ స్టేషన్లతో క్రైమ్ రేట్ ను పూర్తిగా కట్టడి చేసే అవకాశం ఉందని అన్నారు. గతంలో సూరారం లో విచ్చలవిడిగా క్రైమ్ జరిగేదని తెలంగాణ రాష్ట్రనీ ఏర్పడిన తర్వాత క్రైమ్ రేట్ తగ్గిందన్నారు.

ఈ నూతన పీఎస్ ఏర్పాటు తో పూర్తిగా నేర నియంత్రణ కట్టడవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో నేర నియంత్రణ ఉండడం వల్ల పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తున్నాయని మల్లారెడ్డి అన్నారు

# ఆ ఇద్దరి భేటీ వెనుక..పవన్

**విజయవాడ :** ఏపీలో ఎన్నికల రాజకీయం మొదలైంది. టీడీపీ, జనసేన పొత్తు ఖాయమైంది. ఇదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో భేటీ ద్వారా బీజేపీతో పొత్తు దిశగా తొలి అడుగు పడింది. ఈ పొత్తుల వ్యవహారంలో సీట్ల సర్దుబాటు అంశంపైన జనసేన నేత నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేసారు. సీట్లపైన పవన్, చంద్రబాబు చర్చిస్తారని చెప్పటం ద్వారా పొత్తు ఖాయమైందని స్పష్టం చేసారు. ఇదే సమయంలో తన సీటు గురించి ప్రకటన చేసారు. టీడీపీ, జనసేన పొత్తు ప్రకటన లాంఛనమే. బీజేపీతో టీడీపీ అధినేత చంద్రబాబు చర్చలు ప్రారంభించారు. ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో భేటీ అయ్యారు. ఆ సమావేశానికి బీజేపీ జాతీయాధ్యక్షుడు నడ్డా హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో బీజేపీ తో మైత్రి దిశగా చంద్రబాబు నుంచి ప్రతిపాదన అందినట్లుగా సమాచారం. తెలంగాణలో బీజేపీకి తమ నుంచి సహకారం ఉంటుందని.. ఏపీలో తమకు బీజేపీ సహకారం కావాలని చంద్రబాబు ప్రతిపాదించినట్లు చెబుతున్నారు. ఇటు టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా మనోహర్ కీలక వ్యాఖ్యలు చేసారు. సీట్ల సర్దుబాటు వ్యవహారం రెండు పార్టీల అధినేతలు చర్చిస్తారని వెల్లడించారు. ఇప్పటికే జనసేనాని పవన్ సర్వే నివేదికలతో సిద్దం అయ్యారు. తాను ఎక్కడ పోటీ చేయాలనే అంశంతో పాటుగా తమ పార్టీ బలం..బలహీనతల పైన క్షేత్ర స్థాయి సమాచారం సేకరించారు. ఈ నెల 14వ తేదీ నుంచి పవన్ తన వారాహి యాత్ర ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ముందుగా గోదావరి జిల్లాల నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఇప్పుడు చంద్రబాబు ఢిల్లీ యాత్రలో చోటు చేసుకుంటున్న పరిణామాల ఆధారంగా..అవసరం అయితే పవన్ మరోసారి బీజేపీ ముఖ్య నేతలతో సమావేశం అవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పవన్ ప్రతిపాదన కారణంగానే ఇప్పుడు చంద్రబాబు, అమిత్ షా భేటీ జరిగిందని.. మూడు పార్టీలు కలిసి 2014 ఎన్నికల తరహాలో మరో సారి వైసీపీ లక్ష్యంగా ఎన్నికల పొత్తులు ఉంటాయని చెప్పుకొచ్చారు. నెలరోజుల పాటు సంతాప సభలు తెనాలి నుంచి మనోహర్: ఇటు మనోహర్ తాను తెనాలి నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. టీడీపీ, జనసేన పొత్తులో తెనాలి సీటు పైన కొద్ది రోజులుగా చర్చ సాగుతోంది. టీడీపీ సీనియర్ నేత ఆలపాటి..మనోహర్ మధ్య సీటు ఎవరికి దక్కుతుందనే చర్చ సాగింది. ఇప్పుడు మనోహర్ స్వయంగా తన సీట పైన క్లారిటీ ఇచ్చారు. మనోహర్ జనసేనలో ప్రస్తుతం దాదాపుగా నెంబర్ టు స్థానంలో ఉన్నారు. మనోహర్ తెనాలి నుంచి పోటీ చేస్తానని చెప్పటం ద్వారా టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా తొలి సీటు ఖరారైనట్లుగానే భావించాలని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. తెనాలిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దటం తన కలగా మనోహర్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో, ఇక పొత్తులు ఖాయం కావటంతో..సీట్ల ఖరారు పైన ప్రకటనలు మొదలయ్యాయి

# బలంగా నియోజకవర్గాల్లోనే వారాహి యాత్ర

**రాజమండ్రి :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎట్టకేలకు వారాహిని రోడ్డు మీదకు తెస్తున్నారు. పధ్నాలుగో తేదీ నుంచి ఆయన యాత్ర ప్రారంభమవుతుంది. మొదట తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో యాత్ర సాగుతుంది. తిరుపతి నుంచి వారాహి యాత్ర ప్రారంభం అవుతుందని గతంలో జనసేన ప్రకటన చేసింది. ఇప్పుడు రూటు మారింది. అన్నవరం నుంచి ప్రారంభానికి నిర్ణయించారు. పొత్తులు ఖాయమని ఇప్పటికే పవన్ స్పష్టం చేసినందున పోటీ చేసే అన్ని నియోజకవర్గాల్లోనూ గెలవాలని అనుకుంటున్నారు. బలం ఉన్న చోట్ల ఖచ్చితంగా పోటీ చేస్తామని.. పవన్ చెబుతున్నారు. బలం ఉందని భావిస్తున్న గోదావరి జిల్లాల్లోనే మొదట పవన్ రంగంలోకి దిగుతున్నట్లుగా బావిస్తున్నారు. పవన్ కల్యాణ్ గోదావరి జిల్లాలపైనే ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. అక్కడి సామాజిక సమీకరణాలు తనకు కలిసి వస్తాయనే అంచనాలతో ఉన్నారు. టీడీపీ, బీజేపీతో పొత్తుతో వైసీపీ వ్యతిరేక ఓటు చీలకుండా ఎన్నికల్లో పోటీ చేస్తామని పవన్ పలు సందర్భాల్లో చెప్పారు. టీడీపీతో పొత్తు వేళ ఉభయ గోదావరి జిల్లాలు కీలకం కానున్నాయి. ఈ రెండు జిల్లాల్లో ఎక్కవ సీట్లు సాధిస్తే అధికారం కు దగ్గర అవుతామనే అంచనాలు ఉన్నాయి. అందులో భాగంగా అన్నవరం నుంచి వారాహితో పవన్ ప్రజల్లోకి రావాలని నిర్ణయించారు. పశ్చిమ గోదావరిలోనూ యాత్ర కొనసాగుతుందని చెప్పినా..పూర్తి స్థాయిలో షెడ్యూల్ ఖరారు కాలేదు. ముందస్తు ఎన్నికల ప్రచారం నేపథ్యంలోనే ఇప్పటికిప్పుడు పవన్ వారాహి యాత్ర ప్రారంభం పైన నిర్ణయం తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. బీజేపీ కలిసొచ్చినా, లేకున్నా టీడీపీ..జనసేన పొత్తు ఖాయమని చెబుతున్నారు. టీడీపీ ఇప్పటికే మేనిఫెస్టో విడుదల చేసింది. గత ఎన్నికల్లో భీమవరం, గాజువాక నుంచి పోటీ చేసిన పవన్ కల్యాణ్ రెండు స్థానాల్లోనూ ఓడిపోయారు. ఈ సారి రాయలసీమ, ఉత్తరాంధ్ర నుంచి పోటీ చేస్తారని పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పుడు గోదావరి జిల్లాల నుంచి యాత్రకు నిర్ణయించటంతో ఈ సారి తూర్పు గోదావరిలోని పిఠాపురం లేదా కాకినాడ రూరల్ నుంచి పవన్ పోటీ చేస్తారనే వాదన బలపడుతోంది. తన యాత్రలో భాగంగా నియోజకవర్గంలో పవన్ ఫీల్డ్ విజిట్ ఉంటుందని ప్రకటించారు. ప్రతీ రోజు ఉదయం నియోజకవర్గం లో ప్రజల నుంచి వినతులు స్వీకరించేలా నిర్ణయించారు. వీటి ద్వారా స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పైన హామీ ఇచ్చేలా పవన్ ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నారు. టీడీపీ యువ నేత నారా లోకేష్ రాయలసీమలో యువగళం పాదయాత్ర చేస్తున్నారు. ప్రస్తుతం కడప జిల్లాలో యాత్ర కొనసాగుతోంది. సీమలోని మూడు జిల్లాల్లో లోకేష్ యాత్ర పూర్తయింది. ఈ కారణంగానే తిరుపతి నుంచి వారాహి యాత్ర ప్రారంభించాలని భావించినా.. ఆలోచన మార్చుకున్నారని అంటున్నారు. ఇప్పుడు గోదావరి జిల్లాల్లో యాత్ర ఎన్ని రోజులు ఉంటుందనేది ఇప్పటికీ స్పష్టత లేదు. ఎక్కువ సమయం ప్రజలతో గడుపుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. రోజుకో నియోజకవర్గం చొప్పున పర్యటన చేసినా దాదాపు 40 రోజులు గోదావరి జిల్లాలకు కేటాయించాల్సి ఉంటుంది. ఎన్నికలయ్యే వరకూ ప్రజల్లోనే ఉంటారా లేకపోతే.. గ్యాప్ వస్తుందా అన్నది ముందస్తు ఎన్నికల వేడిని బట్టి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

# పొత్తు పొడిచేనా...

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లారు. రెండు రోజులపాటు ఏపీ మాజీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగనుందని తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబు.. సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసానికి చేరుకున్నారు. అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాత్రి 8 గంటల సమయంలో మొదలైన ఈ సమావేశం దాదాపు 40 నిమిషాలపాటు కొనసాగింది. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై బీజేపీ పెద్దలతో చంద్రబాబు చర్చించారు.ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు కావడంతో పొత్తుల విషయంపై చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారని ఏపీలో చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికలు కూడా వచ్చే ఉండటంతో ఎన్డీఏలోకి కొత్త పార్టీలను ఆహ్వానించడంతో పాటు పాత మిత్రులను తమతో కలిసిరావాలని ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ సీఎం వైఎస్ జగన్ పలుమార్లు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రం పెద్దలను కలుస్తుంటారు. రాష్ట్రానికి సంబంధించిన నిధులు, విభజన సమస్యలు, రాజధాని, పోలవరం లాంటి అంశాలపై కేంద్ర మంత్రులతో పలుమార్లు ఢిల్లీలో భేటీ అయి జగన్ చర్చించారు. కానీ అధికారంలో లేని చంద్రబాబు ఢిల్లీ పర్యటన పొలిటికల్ అజెండా కోసమేనని ప్రచారం జరుగుతోంది.జనసేన పార్టీ ఇదివరకే వైఎస్సార్ సీపీ వ్యతిరేక ఓట్లను చీల్చవద్దని చెబుతోంది. బీజేపీతో కలిసి ఉంటామని పవన్ కళ్యాణ్ ప్రకటనలు సైతం చేశారు. అయితే వీరికి మరింత బలం చేకూరాలంటే టీడీపీతో కలిసి రాజకీయ పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళితే ప్రయోజనం ఉంటుందని ఢిల్లీ పర్యటనలో భాగంగా అమిత్ షా, నడ్డాతో చంద్రబాబు చర్చించే అవకాశం ఉంది. ఎన్డీఏలో చేరకపోయినా వైఎస్ జగన్ కేంద్రం నిర్ణయానికి మద్దతు తెలుపుతుంటారు. అవసరమైతే వైఎస్సార్ సీపీ ఎన్డీఏ కూటమిలోకి వస్తుందని, టీడీపీకి మాత్రం ఛాన్స్ ఇవ్వవద్దని సీఎం జగన్ ఇటీవల ఢిల్లీ పర్యటనలో బీజేపీ పెద్దలను కోరినట్లు వాదన సైతం వినిపిస్తోంది. చంద్రబాబు ఢిల్లీ పర్యటన సక్సెస్ అయితే 2014 కూటమి పదేళ్ల తరువాత మరోసారి ఏపీలో రిపీట్ కానుంది. ఆజాది కా అమృత్ మహోత్సవ్ సమయంలో 2019 ఎన్నికల తర్వాత ప్రధాని మోదీని చంద్రబాబు ఒకసారి కలిశారు. జీ20 సన్నాహక సదస్సు సందర్భంగానూ మరోసారి మోదీతో చంద్రబాబు భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని అమిత్ షా, నడ్డాతో చంద్రబాబు చర్చించే అవకాశాలున్నాయి. గతంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో విజయం సాధించిన విషయాలను బీజేపీ పెద్దలతో చంద్రబాబు ప్రస్తావించనున్నారు. రేపు ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ అయ్యే అవకాశం ఉంది. తన అనుభవం ఏపీలో ప్రభావం చూపు తుందని ప్రధానితో సైతం చంద్రబాబు ప్రస్తావించనున్నారు. వచ్చే ఎన్నికల్లో పొత్తుపై జనసేన, బీజేపీ ప్రకటనలు చేస్తున్న క్రమంలో చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్డీఏ నుంచి వైదొలిగిన సమయంలో చంద్రబాబుకు అమిత్ షా లేఖ.. గతంలో ఎన్డీఏ నుంచి టీడీపీ వైదొలగిన సమయంలో చంద్రబాబుకు అమిత్ షా లేఖ రాశారు. చంద్రబాబు తీసుకు న్న నిర్ణయం దురదృష్టకరం, ఏకపక్ష నిర్ణయం అన్నారు. అభివృద్ధికి బదులుగా రాజకీయ అంశాల తో టీడీపీ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చునని చంద్రబాబుకు రాసిన లేఖలో షా పేర్కొన్నారు.

# రెండు రికార్డులను సాధించిన విశాఖ పోర్టు

**విశాఖపట్టణం :** విశాఖపట్నం పోర్టు అథారిటీ పరిధిలోని బీవోటి/ పీపీపీ ఆపరేటర్ గా ఉన్న విశాఖ కంటైనర్ టెర్మినల్ లో .. మే నెలలో అత్యధికంగా 61468 టీయూఈ ల కంటైనర్లను హ్యాండిల్ చేసింది. మార్చి 2023లో హ్యాండిల్ చేసిన 56578 టీయూఈల కంటైనర్ల హ్యాండ్లింగ్ మాత్రమే ఇప్పటి వరకు రికార్డుగా ఉంది. విశాఖ కంటైనర్ టెర్మినల్ పొడవు 390 మీ, వెడల్పు 42 మీటర్లు కాగా.. 16 మీటర్ల డ్రాఫ్ట్ ను కలిగి ఉంది. అలాగే మే 2023లో 49 కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేయడం ద్వారా విశాఖ కంటైనర్ టెర్మినల్ మరో మైలురాయిని అధిగమించింది. ఒకే నెలలో అత్యధిక కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేసిన రికార్డును తిరగ రాసింది.రెండు సరికొత్త రికార్డులను సాధించిన విశాఖ పోర్టు, ఏప్రిల్ 2023లో విశాఖ కంటైనర్ టెర్మినల్ లో 42 కంటైనర్ షిప్పులను హ్యాండిల్ చేసింది. ఇప్పటి వరకు ఇదే ఒక నెలలో అత్యధిక కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేసిన రికార్డుగా ఉంది.

# చిటెక్క మీ సమస్యలు తీరుస్తాది

**వరంగల్ :** ఒక్క ఆరు నెలలు కష్ట పడితే మా ప్రభుత్వం వస్తుందని.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీఎం అవుతాడు అని కొండా మురళి వ్యాఖ్యానించారు. ఇక్కడ కొందరు నాయకులు పేదల జాగలు కబ్జా చేస్తున్నరు. యూపీ ముఖ్యమంత్రి అక్కడ బుల్డోజర్లతో కూలగొడుతుంటే, ఇక్కడ మేం యువతతో కబ్జా రాయుళ్ల ఇండ్లను కులగొట్టిస్తా అన్నారు. తాను ఎవరికి భయపడనని.. యువత గుర్తుపెట్టుకోండి మా కూతురు సుస్మిత మా ఇద్దరి కంటే ధైర్యవంతురాలు. సురేఖ, కొండా మురళి ఇద్దరిని కలిపితే చిట్టక్క అని అన్నారు.అధికారం శాశ్వతం కాదు అని, 45 ఏళు గా తాను ఇలాగే ఉన్నానన్నారు. తన బిడ్డ వద్దకు వెళ్లి సమస్యలు చెప్పుకోవాలని, ఆమె కష్టపడి పైకొచ్చిన వనిత అన్నారు. పులి కడుపున పుట్టిన బిడ్డ మా కూతురు. యువత అంత పులులే. ఒక్క ఆరు నెలలు కష్టపడండి. మన ప్రభుత్వం రాబోతోంది. రేవంత్ రెడ్డి సీఎం అవుతారని గ్యారంటీగా చెబుతున్నా అన్నారు. తాను ఎటు పార్టీ మారితే అటు సీఎం అవుతారంటూ కొండా మురళి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన కాలు అటువంటిదని, తన లక్ అలా ఉంటుందని ఈ కిటుకు ఎవరికీ తెలియదన్నారు. అధిష్టానానికి ఈ విషయాలు చెప్పినా తాను పట్టించుకోను అన్నారు. తాను ఎక్కడికి పార్టీ మారానంటే, ఆ పార్టీ నేత సీఎం అవుతారని వ్యాఖ్యానించారు.మహబూబాబాద్ గడ్డ మీద రాళ్లు ఏసుకున్నాం, కాల్చుకున్నాం. కానీ చివరికి ఏమైంది, రావయ్యా అంటూ సీఎం కేసీఆర్ పిలిచారని గుర్తుచేసుకున్నారు. రేపు రేవంత్ రెడ్డి సీఎం అవుతారు. సురేఖకు మంత్రి పదవి వస్తుంది. మీ కష్టాలు తీరతాయి. కోవిడ్ సమయంలో రేషన్ డీలర్లను కూడా వదిలిపెట్టలేదు. ఎందుకంటే వాళ్ల నాయకుడు దయాకర్ అలాంటి వ్యక్తి కనుక వీళ్లకు అదే బుద్ధులు వచ్చాయంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. తన సెల్ ఫోన్ రూ.1400 దేనని, వరంగల్ జిల్లాలో రూ.18 వేలకు తొలి ఫోన్ కొన్నది తానేనన్నారు కొండా మురళి. సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్ కు వెళ్లండి, నా ఐడెండిటీ కార్డు ఇస్తానని భరోసా ఇచ్చారు. యూపీ సీఎం బుల్డోజర్లతో నెట్టించా అంటున్నారు, తాను మాత్రం యువతతోనే ఆ పని చేయిస్తానన్నారు.

# ర్యాంకింగ్స్‌లో ఐఐటీ-మద్రాస్ ఓవరాల్‌గా అగ్ర స్థానం

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం విద్యా సంస్థల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. 2022కి గాను విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ-మద్రాస్ ఓవరాల్‌గా అగ్ర స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో ఐఐఎస్సీ-బెంగళూరు, ఐఐటీ-బాంబే, ఐఐటీ-ఢిల్లీలు నిలిచాయి. 10వ స్థానంలో జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఉంది. యూనివర్సిటీల ర్యాంకింగ్‌లో మొదటి స్థానంలో ఐఐఎస్సీ-బెంగళూరు, రెండో స్థానంలో జేఎన్యూ-న్యూఢిల్లీ, మూడోస్థానంలో జామియా మిలియా యూనివర్సిటీ-న్యూఢిల్లీ నిలిచాయి. ఇక యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 10వ స్థానం దక్కించుకుంది.వరంగల్‌లోని నేషన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 45వ స్థానంలో నిలవగా ఉస్మానియా యూనివర్సిటీ 46వ స్థానంలో ఉంది.

ఇక యూనివర్సిటీల విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీకి 22వ స్థానం, ఆంధ్రా యూనివర్సిటీకి 36వ స్థానం దక్కింది. ఇంజనీరింగ్ విభాగం విషయానికొస్తే.. మొదటి స్థానంలో ఐఐటీ (మద్రాస్), 10వ స్థానంలో ఐఐటీ (హైదరాబాద్), 21వ స్థానంలో ఎన్‌ఐటీ (వరంగల్) నిలిచాయి. మేనేజ్మెంట్ విభాగంలో అగ్రస్థానంలో ఐఐఎం-అహ్మదాబాద్, రెండో స్థానంలో ఐఐఎం-బెంగళూరు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఫార్మసీ విభాగంలో మొదటి స్థానంలో జామియా హమ్‌దర్ద్ (న్యూఢిల్లీ), రెండోస్థానంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (హైదరాబాద్), ఆర్కిటెక్చర్ విభాగంలో మొదటి స్థానంలో ఐఐటీ-రూర్కీ, 7వ స్థానంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ) నిలిచాయి.లా విభాగంలో మొదటి స్థానంలో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (బెంగళూరు), 4వ స్థానంలో నల్సార్ యూనివర్సిటీ (హైదరాబాద్) ఉన్నాయి. డెంటల్ విభాగంలో సవీత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ (చెన్నై), రెండో స్థానంలో మణిపాల్ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (మణిపాల్)లు నిలిచాయి. వైద్య విద్య విభాగంలో మొదటిస్థానంలో ఎయిమ్స్ (న్యూఢిల్లీ), రెండోస్థానంలో ఖఉఎఓఇఖీ (చండీగఢ్), 3వ స్థానంలో క్రిస్టియన్ మెడికల్ కాలేజీ (వెల్లూర్)లు ఉన్నాయి. విద్యా సంస్థల ర్యాంకింగ్స్

# ఒడిశా రైలు ప్రమాదంపై సీబీఐ విచారణా..

**న్యూఢిల్లీ :** ఒడిశా రైలు ప్రమాదంపై ప్రతిపక్షాలు భగ్గమంటున్నాయి. కవచ్ సిస్టమ్ ఎందుకు పెట్టలేదంటూ ప్రశ్నిస్తున్నాయి. మోదీ సర్కార్ వైఫల్యం వల్లే ఇంత ఘోర ప్రమాదం జరిగిందని తేల్చి చెబుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ బీజేపీకి గురి పెట్టింది. ఇప్పటికే ప్రియాంక గాంధీ ప్రధాని మోదీపై విమర్శలు చేయగా...ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా స్పందించారు. ప్రధాని మోదీకి ఓ లేఖ రాశారు. ఈ ప్రమాదంపై ఎన్నో అనుమానాలున్నాయన్న ఖర్గే...మోదీ ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తప్పుడు నిర్ణయాలతో రైల్వేని ప్రమాదంలోకి నెట్టేశారని ఆరోపించారు. "మోదీ సర్కార్ తీసుకున్న కొన్ని అనాలోచిత నిర్ణయాల వల్ల రైల్వే ప్రయాణం ప్రమాదకరంగా మారింది. దేశ ప్రజల్ని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తోంది" అని స్పష్టం చేశారు

ఇదే సమయంలో కేంద్రరైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌పైనా విమర్శలు చేశారు ఖర్గే. ప్రమాదంపై విచారణకు సీబీఐని నియమించడాన్నీ తప్పుపట్టారు. నేర సంఘటనల్ని ఇన్వెస్టిగేట్ చేసే సీబీఐకి రైల్వేతో ఏం సంబంధం అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలకు సీబీఐ ఎలాంటి బాధ్యత వహించలేదని తేల్చి చెప్పారు. "సీబీఐ ఉన్నది కేవలం నేర సంఘటనల్ని విచారించేందుకు. రైల్వే ప్రమాదాలకు సీబీఐకి ఏంటి సంబంధం? సీబీఐ మాత్రమే కాదు. మరే దర్యాప్తు సంస్థకీ దీంతో పని లేదు. టెక్నికల్, పొలిటికల్ ఫెయిల్యూర్స్‌కి సీబీఐ ఎలా బాధ్యత వహిస్తుంది? రైల్వే సేఫ్టీ గురించి వీళ్లకు ఏం అవగాహన ఉంటుంది? సేఫ్టీ సిగ్నలింగ్ గురించి తెలుస్తుందా?"రైల్వేలో సంస్కరణలు తీసుకొస్తున్నామని మోదీ సర్కార్ ప్రచారం చేసుకుంటుందే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు ఖర్గే. రైల్వేపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని మండి పడ్డారు. "ఏళ్లు గడిచే కొద్ది రైల్వేని మరింత సంస్కరించాలి. సామర్థ్యం పెంచాలి. కొత్త టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి. ఇవన్నీ వదిలేసి మోదీ ప్రభుత్వం రైల్వేపై సవితి తల్లి ప్రేమ చూపిస్తోంది. ప్రమాదం ఎందుకు జరిగిందో అని రైల్వే మంత్రే స్వయంగా చెబుతున్నారు. మళ్లీ ఆయనే సీబీఐకి అప్పగించామని అంటున్నారు. 2016లో కూడా కాన్పూర్‌లో రైలు ప్రమాదం జరిగితే నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ విచారణ చేపట్టాలని అన్నారు. ఆ తరవాత 2017లో ఏ ఎన్నికల ర్యాలీలో అది ప్రమాదం కాదు కుట్ర అని తేల్చి చెప్పారు. ఇప్పుడు జరిగింది కూడా కుట్రే అయితే అందుకు కారకులైన వాళ్లను కఠినంగా శిక్షించాలి"

# రియల్ ఎస్టేట్ మార్కెట్ బూమ్

**హైదరాబాద్ :** దేశంలోని టాప్ 7 నగరాల్లో రియల్ ఎస్టేట్ మార్కెట్ బూమ్ లో ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ ఏడు నగరాల్లో విక్రయిస్తున్న ఇళ్ల సంఖ్య పరిమాణం పరంగా చూస్తే 36 శాతం పెరిగింది. దాని విలువ 2023 ఆర్థిక సంవత్సరంలో రికార్డు సృష్టించింది. మొత్తంగా 48 శాతం పెరుగుదల కనిపించింది. ఈ కాలంలో రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ ఖరీదు చేసే ఇళ్లకు డిమాండ్ పెరిగిందని నివేదిక పేర్కొంది. గత మూడేళ్లలో దీని వాటా 5 శాతం నుంచి 20 శాతానికి పైగా పెరిగింది.ప్రాపర్టీ కన్సల్టెన్సీ అనరాక్ గ్రూప్ సోమవారం విడుదల చేసిన డేటా ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలోని టాప్ 7 నగరాల్లో నివాస ప్రాపర్టీ అమ్మకాలు 48 శాతం పెరిగి రూ. 3.47 ట్రిలియన్‌లకు చేరుకోనున్నాయి. సంవత్సరంలో విక్రయించిన మొత్తం గృహాల సంఖ్య 36 శాతం వృద్ధిని సాధించింది. యూనిట్ల సంఖ్య 379,000కి పెరిగింది. ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతం 2023లో విలువ, వాల్యూమ్ పరంగా అత్యధిక మార్కెట్ వాటాను సాధించింది. గణాంకాల ప్రకారం, విక్రయించబడిన మొత్తం ఇళ్లలో 30 శాతం ఈ ప్రాంతంలోనే ఉన్నాయి.

ఇవి మొత్తం రూ.1.67 లక్షల కోట్లకు విక్రయించబడ్డాయి. ఇది విలువ పరంగా మొత్తం మార్కెట్ వాటాలో 48 శాతం. విక్రయించిన ఇళ్ల సంఖ్య విషయానికొస్తే ముంబై తర్వాత పూణే వాటా 17శాతం మరియు ఢిల్లీ వాటా 16శాతంగా ఉంది. గతేడాదితో పోలిస్తే పూణేలో విక్రయించిన మొత్తం ఇళ్ల విలువలో 77 శాతం పెరుగుదల ఉంది. రూ. 1.5 కోట్ల కంటే ఎక్కువ ధర కలిగిన ఇళ్లను కలిగి ఉన్న లగ్జరీ హౌసింగ్ విభాగంలో వరుసగా రెండో ఏడాది విక్రయించిన మొత్తం యూనిట్లు భారీగా పెరిగాయి.వాల్యూమ్‌ల పరంగా ఈ గృహాల మొత్తం మార్కెట్ వాటా 2022లో 10 శాతం నుండి 2023లో 20 శాతానికి పెరుగుతుందని అంచనా. 2021 ఆర్థిక సంవత్సరంలో ఈ వాటా 5 శాతంగా ఉంది. విలాసవంతమైన ఇళ్ల విక్రయాలు ఊపందుకున్నాయి. విలాసవంతమైన హౌసింగ్‌లో ఇలాంటి పెరుగుదలకు కారణం మెరుగైన ఇంటి యాజమాన్యం, మెరుగైన సంపాదన, లైఫ్‌స్టైల్, రీసేల్ వాల్యూ గ్రోత్ పరంగా భవిష్యత్తుకు తగినట్లుగా ఉండే గృహాల కోరిక పెరిగిందని అనరాక్ చైర్మన్ అనూజ్ పూరి అన్నారు. వీటి కోసం ఎంత ఖర్చైనా భరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కోవిడ్ మహమ్మారి తర్వాత, లగ్జరీ రియల్ ఎస్టేట్‌లో అనూహ్య పెరుగదల కనిపించింది.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ముట్టడి

**హైదరాబాద్** హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. నాంపల్లిలోని టీఎస్పీఎస్సీ కార్యాలయం ఎదుట బీఎస్పీ కార్యకర్తలు ధర్నా నిర్వహించడంతో వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు.

దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీ లో ఇంటి దొంగలను తక్షణమే అరెస్టు చేయాలని, కమిషన్ పూర్తి ప్రక్షాళన తరువాతనే గ్రూప్-1, ఇతర పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**- ప్రతి నెలకు 30,000 గౌరవ వేతనం ఇవ్వాలి**

**- జిల్లా అధ్యక్షులు సాధిక్ పాష**

**నాగర్ కర్నూల్** రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని నాగర్కర్నూల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సాధిక్ పాష అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రజా క్రాంతి దినపత్రికతో వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కమిషన్ తక్కువ ఇవ్వడంతో కుటుంబాలు గడవక ఇబ్బందులకు గురవుతున్నామని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు 17240 మంది ఉన్నారని. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 540 మంది. లింగాల మండలంలో 25 మంది రేషన్ డీలర్ల ఉన్నావని వారు కోరారు. ప్రభుత్వ ప్రస్తుతం ఒక క్వింటాల్కు 70 రూపాయల కమిషన్ మాత్రమే ఇస్తున్నారని. ఒక డీలర్ కు 60,- 70 కిట్టాలు మాత్రమే ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నావని, ఐదువేల కవిషలతో 2000 కిరాయి, ఒక క్వింటాల్కు అమలీలకు 15 రూపాయల చొపున 1000, రూపాయలు, కరెంటు బిల్లు ప్రతి నెలకు 300 బియ్యం తూకం చేసే గుమస్తకు 4000 ఈ విధంగా మాకు ఎలాంటి లాభం లేదు. ఇలాంటి ఇబ్బందులతో ప్రతి నెల ప్రజలకు బియ్యం పంపిణీ చేస్తూ అనేక ఇబ్బందులు భరిస్తూ జీవనం సాగించాలంటే ఎంతో కష్టాలతో నష్టాలతో ఉన్నాము మాకు రోజంతా కష్టపడితే 100 రూపాయలు కూడా మిగలడం లేదు ఇతర రాష్ట్రాల్లో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక విధంగా జీతాలు ఇస్తున్నారు కొన్ని రాష్ట్రాల్లో క్వింటాల్కు 250 రూపాయలు ఇస్తున్నారుమా కుటుంబాలు పోసించలేకపోతున్నామని, మా కుటుంబాల పై రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ దిష్టి సారించి ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు. ప్రతి రేషన్ డీలర్ కు నెలకు 30,000 గౌరవ వేతనం ప్రకటించి ఆదుకోవాలని రేషన్ డీలర్లు మొరపెట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా ఉపాధ్యక్షులు రఘురాములు లింగాల, మండల అధ్యక్షులు ఏల్లగౌడ్, తిరుపతయ్య శంకర్ నాయక్ అరవింద్ గౌడ్ రాయవరం శేఖర్ శ్రీనివాసులు అప్పయిపల్లి అనురాధ లింగాల వెంకటరమణ లింగాల ఇగ్బాల్ రాంపూర్ తిరుపతయ్య వల్లవాపూర్ సువర్ణ కోమటికుంట,తదితరులున్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి

**- నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**

**నూజివీడు** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నూజివీడులో సోమవారం ర్యాలీ నిర్వహించారు. నూజివీడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి చారిత్రాత్మక చిహ్నమైన గుర్రం గేటు వరకు ర్యాలీ జరిపారు. "ప్లాస్టిక్ నిషేధం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం-పచ్చని ప్రకృతిని ఆహ్వానిద్దాం" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, త్రివిధ విద్యాసంస్థల అధినేత సబ్బినేని శ్రీనివాస్ లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించేందుకు కంకణబద్ధులై ముందడుగు వేయాలని సూచించారు. పచ్చని చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించటం పౌరులుగా బాధ్యతను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా గుర్రం గేటు వద్ద మొక్కలను నాటి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, కౌన్సిలర్ కందుల సత్యనారాయణ
సచివాలయ శానిటరీ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- అత్యవసర పరిస్థితిలో సిపిఆర్ శిక్షణ కార్యక్రమం**




**కర్నూల్** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమర్జెన్సీ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ రామ్ శివ నాయక్ చెప్పారు. కర్నూల్ మెడికల్ కాలేజ్ ఆవరణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ( ఎం ఎల్ హెచ్ పి) కు ఆరు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమర్జెన్సీ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ రామ్ శివ నాయక్ మాట్లాడుతూ బేసిక్ లైఫ్ సపోర్ట్ (బి యల్ ఎస్), పాము, తేలు, కుక్క కాటుకు, రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర ప్రథమ చికిత్స వారిని పై ఆసుపత్రులకు రెఫెరల్ చేయడం గాయాలకు కుట్లు వేయడం కట్లు కట్టడం వివిధ రకాలైన ఇంజక్షన్లు వేయడం అత్యవసర పరిస్థితుల్లో సి పి ఆర్ చేయడం గురించి శిక్షణలో అభ్యర్థించారు అన్నారు తద్వారా మీ పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిహెచ్ఓలకు ఆదేశించారు. అనంతరం వారికి సర్టిఫికెట్ ప్రధానం చేశారు కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎమర్జెన్సీ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ రామ్ శివ నాయక్, వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ రోజా రాణి ,డిపిఓ విజయ రాజు, నోడల్ అధికారులు, ఐజెల్ హాక్, సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు రుక్మిణి, సరళ, మంజుల పాల్గొన్నారు.

# పని వద్దు -బడి ముద్దు

**- పిల్లలందరు పాఠశాలలో ఉండాలి**

**- సిఏసిఎస్ జిల్లా కన్వీనర్ చిన్న స్వామి**



**నాగర్కర్నూలు** బాల బాలికలకు పని వద్దు -బడి ముద్దు,అనే నినాదంతో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మండల పరిధిలోని మొల్ల చింతలపల్లి గ్రామంలో శ్రావిక చైతన్య కేంద్రం ఆధ్వర్యంలో,( సి ఏ సి ఎస్ ) క్యాపియన్ అగినేస్ట్ చైల్డ్ లేబర్ నేట్ వర్క్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో సిఏసిఎస్ జిల్లా కన్వీనర్ చిన్న స్వామి, మరియు కో కన్వీనర్ మైలగాని శ్రీనివాస్ యాదవ్. పాల్గొని మాట్లాడుతూ, బడి బయట ఉన్న ప్రతి ఒక్కరు కూడా పాఠశాలలో చేరాలని గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సంవత్సరాల పిల్లలందరూ పాఠశాలలో ఉండాలని, పిల్లలతో ఎవరు కూడా పనులు చేయించరదని. ప్రభుత్వం బాల బాలికలకు ఎన్నో సంక్షేమ హాస్టల్లలు నెలకొల్పిందని అందులో విద్య కొనసాగే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఏసిఎస్ జిల్లా కో కన్వీనర్ మైలగాని శ్రీనివాస్ యాదవ్, వాలంటీర్లు రవీందర్ శివశంకర్ నరేష్ తేజ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# సైన్‌పెట్‌లో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ బృందం




**నాగర్ కర్నూల్** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రోగ్రాంలో భాగంగా శాయంపేట విలేజ్ లో యుపిఎస్ శాయంపేట ప్రధానోపాధ్యాయులు గణేష్ మరియు ఉపాధ్యాయ బృందం చందు నాయక్, నాగేశ్వరి బాయ్, మౌనిక ,రవి నాయక్ మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎండి తాహిర్ పాషామరియు జెడ్ పి హెచ్ ఎస్ అంబటిపల్లి ఉపాధ్యాయ బృందం సి ఆర్ పి విష్ణు అంగన్వాడీ టీచర్లు కలిసి బడిబాట ప్రోగ్రాంలో భాగంగా శాయంపేట విలేజ్ లో గవర్నమెంట్ పాఠశాలలో కల్పిస్తున్న వసతులను వివరిస్తూ మరియు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన విషయం గ్రామస్తులకు తెలియజేస్తూ ప్రభుత్వం మన ఊరు మన బడిలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతుల గురించి తెలియజేయడం జరిగింది.గవర్నమెంట్ స్కూల్లో ప్రాధాన్యతను తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు గ్రామంలో క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను యుపిఎస్ శాయంపేట పాఠశాలలో 7 వ తరగతి చదివిన విద్యార్థులను జెడ్పిహెచ్ఎస్ అంబటిపల్లి స్కూల్లో చేర్పించమని విద్యార్థులను వారి ఇంటి దగ్గరికి వెళ్లి ఆహ్వానించడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- దళిత రత్న తగిలి అరుణ్ కుమార్**

**నాగర్ కర్నూల్** లింగాల: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ,దళిత రత్న తగిలి అరుణ్ కుమార్ అన్నారు.సోమవారం లింగాల మండలంలోని దారారం గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రామ కమిటీ అధ్యక్షులుగా మారేడి యాదయ్య,ప్రధాన కార్యదర్శి గా మూడవత్ రాంబాబు,కోశాధికారి గా వస్త్రాల రవి,ఉపాధ్యక్షులు సురేందర్,శ్రీశైలంలతో పాటు 25 మంది కార్యవర్గ సభ్యులకు ఆయన నియామక పత్రాలు అందజేశారు.ప్రపంచ మేధావి, భారత రత్న,రాజ్యాంగ నిర్మాత డా,,బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదనీ,ఆయన అందరి వాడు అనీ ఆయన సిద్ధాంతాలను ,ఆశయ సాధనలో యువత ముందుండాలని,అంబేద్కర్ అంతిమ లక్ష్యమయిన రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావుడ్య శ్రీనివాసులు, మారేడి కుమార్, డా,,శ్రీనివాస్ రాథోడ్,బుచ్చయ్య,మహేష్,శివ కుమార్,బొందయ్య,వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సిఫార్స్ లేఖలపై దర్శనాలు బంద్

తిరుమల

తిరుమలలో జూలై 15వ తేదీ వరకు శుక్ర, శని, ఆది వారాలలో సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు, సుప్రభాత సేవలను రద్దు చేస్తు న్నట్లు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనం లో డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఈవో విలేకరులతో మాట్లాడుతూ, ఘాట్రోడ్లలో ప్రమాదాల నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేశామని, మహారాష్ట్రలోని నవీ ముంబైలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి 600 కోట్ల రూపాయలు విలువచేసే స్థలాన్ని టిటిడికి మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, రూ. 100 కోట్ల వ్యయంతో రేమాండ్స్ అధినేత సింఘానియా ఆలయాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారన్నారు. అలాగే టీటీడీ పద్మావతి హృదయాలయంలో ఇప్పటి వరకు 1450 మంది చిన్నారులకు గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించామని, అదేవిధంగా వేసవి సెలవుల్లో తిరుమల శ్రీవారి దర్శనార్థం విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందిస్తున్నాయని.. ఇందుకోసం జూలై 15 వ తేదీ వరకు శుక్ర, శని, ఆదివారాల్లో విఐపి బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామన్నారు.

# పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్,**
**జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి**



**నంద్యాల** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటే బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీ చిన్న చెరువు కట్ట గట్టుపై అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్, స్థానిక ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి నాగినిరెడ్డి, డిఎఫ్ఓ వినీత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డిఎస్పీ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి మానవ జీవనశైలిని ప్రోత్సహించడానికి భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో నంద్యాల చెరువుకట్ట, ఎస్బీఐ కాలనీల్లో జామున్, ఫికస్, మద్ది, మేడి తదితర విభిన్న రకాల అటవీ జాతులను మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం రోజూ వచ్చే వాకర్స్ చే జిల్లా కలెక్టర్ పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు.×జిల్లా అటవీశాఖ అధికారి వినీత్ కుమార్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి అటవీ విశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 900 కార్యక్రమాలను నిర్వహించామన్నారు. చెరువు కట్ట వెంట ఉన్న కాలిబాటకు నంద్యాల ట్యాంక్ బండ్ అని పేరు పెట్టేందుకు బోర్డుతో పాటు దాదాపు 100 చెట్లను నాటామన్నారు. రోజూ వచ్చే వాకర్స్ ఒక అసోసియేషన్‌గా ఏర్పడి ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## బీసీ రాగంతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కేనా.?

బీసీ సామాజిక వర్గం బిఆర్ఎస్ వెంటే ఉంటోంది. దీనికి కారణం బీసీ సామాజిక వర్గాన్ని ఆకర్షించేలా కేసీఆర్ చేపడుతున్న విధానాలు, అలాగే కేబినెట్ లో కూడా బీసీ వర్గానికి చెందిన సభ్యులకే అధిక ప్రాధాన్యం ఇవ్వడం వంటివి చేస్తున్నారు. అందుకే బీసీలు బీఆర్ఎస్ కు అండగా నిలుస్తు వస్తున్నారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ అధిస్తానం ఆ బిసి వర్గాలను కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలని ప్రణాళికలు సిద్దంచేస్తున్నారు.దీనిలో భాగంగా సీట్ల కేటాయింపులో బీసీలకు 50 శాతం టికెట్లు కేటాయించే విధంగా వ్యూహరచన చేస్తున్నారని సమాచారం.అలాగే బీసీలను ఆకర్షించే విధంగా మేనిఫెస్టో రూపకల్పన చేయసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని సమాచారం. ఇటీవల జరిగిన పీఏసి సమావేశంలో టి కాంగ్రెస్ నేతలు దీనిపైనే ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఇక బీసీ రిజర్వేషన్లను 40 శాతానికి పెంచుతామని కూడా ఇటీవల కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దీన్ని బట్టి చూస్తే బీసీలపై కాంగ్రెస్ ఎంతలా ఫోకస్ చేస్తోందో అర్థం చేసుకోవచ్చు.మరి కాంగ్రెస్ వల్లిస్తున్నా ఈ బీసీ మంత్రం ఆ పార్టీకి ఎలాంటి ఫలితాలను తెచ్చి పెడుతుందో చూడాల్సిందే.

## ఒడిశా ఘటనతో రైల్వే అలర్ట్

వారం రోజుల పాటు దేశవ్యాప్తంగా భద్రతా డ్రైవ్ చేపట్టాలని రైల్వే శాఖ ఆదేశించింది. రిలే గదులు, సిగ్నలింగ్ ఉపకరణాన్ని నియంత్రించగలిగే ప్రదేశాలు రెండు రెట్లు లాకింగ్ కన్వెన్షన్‌తో లాక్ చేస్తారు. ఇందులో స్టేషన్ మాస్టర్, సిగ్నలింగ్ సిబ్బంది ఇద్దరూ దానిని తెరవడానికి అవసరం. రైల్వేల భద్రత దృష్ట్యా ప్రతి క్లిష్టమైన పాయింట్ వద్ద కీలకమైన సిగ్నలింగ్ వ్యవస్థను నిర్వహించడంలో తనిఖీలు చేపట్టాలని నిర్ణయించారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా అన్ని స్టేషన్లలోనూ క్యాబిన్ లు, హౌసింగ్ సిగ్నలింగ్ పరికరాలను తనిఖీ చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. అలాగే డబుల్ లాకింగ్ వ్యవస్థ సరికాదనే ఉందని నిర్ధారించుకోవాలని రైల్వేశాఖ ఆదేశాల్లో తెలిపింది. స్టేషన్లలోని అన్ని రిలే గదులు తనిఖీ చేయాలని, డబుల్ లాకింగ్ అమరికను సరిచూసుకోవాలని తెలిపింది. డ్రైవ్ సమయంలో సిబ్బంది డేటా లాగింగ్, తలుపులు తెరవడం, మూసివేయడం కోసం ఎస్ఎంఎస్ హెచ్చరికలు వస్తున్నాయా లేదో చూడాలి. పనిచేస్తున్న డబుల్ లాకింగ్ సిస్టమ్ రిలే గది యొక్క తాళం తెరిచినప్పుడు లేదా మూసివేయబడినప్పుడు సంబంధిత అధికారులకు ఎస్ఎంఎస్ హెచ్చరిక వెళ్తుంది. సిగ్నలింగ్ పరికరాల కోసం డిస్కనెక్ట్, రీకనెక్షన్ నిర్దేశించిన నిబంధనలు, విధానాల ప్రకారం జరిగేలా చూడాలని కూడా రైల్వేశాఖ సిబ్బందిని ఆదేశించింది.

## విశాఖపట్నం ఐటీకి చిరునామా కావాలి

వివరించారు. స్థిరధరల సూచీ ప్రకారం 2019లో రాష్ట్రం ఏపీ జీడీపీ వృద్ధి 5.36 శాతం, ఇది దేశ సగటు 6.5శాతం కన్నా తక్కువ అని వివరించిన అధికారులు, గడచిన నాలుగేళ్లలో మంచి ప్రగతి ఉందని సీఎంకు తెలిపారు. 2021-22లో రాష్ట్ర జీఎస్‌డీపీ గ్రోత్ రేట్ 11.43శాతానికి పెరగం శుభపరిణామం అయితే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా నంబర్ వన్ స్థానంలో నిలుస్తున్నామని అధికారులు అంటున్నారు. 2022-23లో జీడీఎస్‌డీపీలో గ్రోత్ రేట్ 16.22 శాతంగా ఉందని, జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్ల వాటా కలిగి ఉందన్నారు. పారిశ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగిందని, 2022 జనవరి %--% డిసెంబరు మధ్యకాలంలో రూ.45,217 కోట్ల పెట్టుబడులు వచ్చాయని అధికారులు నివేదికలో పేర్కొన్నారు.

### ఉత్పత్తుల్లో మనం అదుర్స్

2022-23లో రూ.1.6లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులు రాష్ట్రం నుంచి ఎగుమతి కాగా, 2021-22లో ఎగుమతుల విలువ 1.43 లక్షల కోట్లు ని, ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అది రూ. రూ.1.6లక్షల కోట్లు పెరిగిందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, పారిశ్రామిక రంగ ప్రగతిలో ఎంఎస్ఎంఈలది కీలక పాత్రని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సూచించారు. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు కూడా ఈ రంగంలోనే ఉన్నాయని, ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం మార్గదర్శకంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న ఉత్పత్తులు ఏంటి వాటి ఉత్పత్తిని సాధించడానికి ఎంఎస్ఎంఈలకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానం ఉత్పత్తి అయిన వస్తువులకు అంతర్జాతీయంగా ప్రముఖ బహుళజాతి సంస్థలతో అనుసంధానం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఎంఎస్ఎంఈలకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందేలా చూడటంతో పాటుగా,ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పరిశ్రమల శాఖలో ఎంఎస్ఎంఈల కోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకు ఒక కార్యదర్శిని కూడా నియమించాలని సీఎం అన్నారు. రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకు సాగాలని, నైపుణ్యాలను పెంచడం పైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని అదికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

### గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ఒప్పందాలు, ప్రతిపాదనలు

పెట్టుబడులకు సంబంధించి మరికొన్ని వివరాలను అందరికి తెలిసేలా చూడాలని అదికారులను సీఎం అదేశించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 10 సార్లు ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించి.. 59 ప్రాజెక్టులకు ఆమోదం తెలపటం అభినందనీయమని, వీటిద్వారా రూ. 3,39,959 కోట్ల పెట్టుబడులు, 2,34,378 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయని వెల్లడించారు. 2016 నుంచి 2018 వరకూ గత ప్రభుత్వం భాగస్వామ్య సదస్సుల ద్వారా 1,739 ఎంఓయూలను కుదుర్చుకుంటే రూ. 18,87,058 కోట్ల పెట్టుబడులు వస్తాయని చెప్పారని, అయితే ఇందులో 10శాతం కూడా వాస్తవరూపం దాల్చలేదని జగన్ అన్నారు.

## పొంగులేటికి బంపరాఫర్

చేరలేదు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఆయనకు గాలం వేసినా పార్టీలో చేరే విషయంపై ఆయన స్పష్టతనివ్వలేదు. బీజేపీ తరపున ఈటల రాజేందర్ బృందం, కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీ టీం ఇటీవల ఆయనతో చర్చలు జరిపారు. అయినా ఆయన ఏ పార్టీ వైపు మొగ్గు చూపలేదు. కర్ణాటక ఎన్నికల ఫలితాల ఆధారంగా పొంగులేటి నిర్ణయం తీసుకుంటారని ఆయన్న సన్నిహితులు వెల్లడించారు. అయితే కర్ణాటకలో ఎన్నికల ఫలితాలు వచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా ఆయన మాత్రం ఏ పార్టీలో చేరే విషయంపై మౌనం వీడటం లేదు. పైగా పార్టీలో చేరే విషయంపై ఇటీవల ఆయన కీలక కామెంట్స్ చేశారు. తాను ఏ పార్టీలో చేరితే ఆ పార్టీనే తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. తాను ఏ పార్టీలో చేరుతా అనే విషయంపై మరో 15 రోజుల్లో చెబుతానంటూ మూడ్రోజుల క్రితం కామెంట్స్ చేశారు. ఈ నేపథ్యంలో పొంగులేటికి ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ బంపరాఫర్ ఇచ్చారు. తన పార్టీలో చేరితో ఖమ్మంలో ఎవరికి కావాలంటే వారికే అసెంబ్లీ సీట్లు ఇవ్వటంతో పాటు అధికారంలోకి రాగానే ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తానంటూ ఓపెన్ ఆఫర్ ప్రకటించారు. పొంగులేటితో పాటు బీఆర్ఎస్ పార్టీని వీడిన జూపల్లి కృష్ణారావు, ఈటల రాజేందర్, కొండవిశ్వేశ్వర్ రెడ్డిలను సైతం ఆయన తన పార్టీలోకి ఆహ్వానించారు. మీరంతా కలిసి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే ఒక్కసీటు కూడా గెలవలేరని అన్నారు. ఇప్పటికే చాలా పార్టీలు మారారని ప్రజాశాంతి పార్టీలోనూ చేరాలని పాల్ కోరారు.తాను అన్నగా అండగా ఉంటానని నేతలకు కేఏ పాల్ భరోసానిచ్చారు. ప్రజాశాంతి పార్టీలోకి వస్తే కావాల్సిన పొజిషన్ ఇస్తానని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా ఆరు నెలల కాలం మాత్రమే ఉంటానని నవంబర్ నుంచి ఏప్రిల్ వరకు ముఖ్యమంత్రిగా ఉండి వివిధ దేశాల నుంచి ప్రెసిండెంట్లను, మిలయనీర్లను పిలిపించి ఖమ్మం జిల్లాలో 10 వేల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపడాతానని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం పెన్షన్లు, రైతుబంధు, నిరుద్యోగ భృతిని డబుల్ చేద్దామని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే.. ఖమ్మంలో బడుగుబలహీన వర్గాలు, ముస్లీం,మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఓట్లు వెయ్యరని పాల్ వ్యాఖ్యనించారు. పొంగులేటి కోరుకున్న 10 స్థానాలు ఆయనకు కావాల్సిన అభ్యర్థులకే ఇస్తానని పాల్ అన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉంటే పొంగులేటిని ఉపముఖ్యమంత్రిని చేస్తానని చెప్పారు. అందుకు ప్రజాశాంతి పార్టీలో చేరాలని పాల్ పొంగులేటిని కోరారు. మరి పాల్ ఆహ్వానం మేరకు పొంగులేటి ప్రజాశాంతి పార్టీలో చేరుతారా.? లేక మరో పార్టీలోకి వెళ్తారా.? అది కాకుండా సొంత పార్టీ పెడతారా.? అనేది వేచి చూడాలి.

## విశాఖలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాఖపట్నం** విశాఖలో ఘనంగా ప్రపం చ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిం చారు.రుషికొండలో జరిగిన దినోత్సవం లో జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎం సీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, జూ అధికారులు పాల్గొన్నారు.అటవీశాఖ, ఇందిరాగాంధీ జూ పార్క్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ఈకో వైజాగ్ అనే కార్యక్రమాన్ని జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించామని,ఐదు ప్రధాన అంశాల అజెండాతో ఈకొ వైజాగ్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని చెప్పా రు.వైజాగ్ లో నో ప్లాస్టిక్ అనే అంశంపై అవగాహన సదస్సులను కూడా నిర్వ హిస్తున్నామని చెప్పారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తాం

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ సంఘాల నేతలతో కేబినెట్ సబ్ కమిటీ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకుంది. 2014 జూన్ 2కి ముందు ఐదేళ్లు పని చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. సచివాలయంలో ఉద్యోగ సంఘాలతో మంగళవారం కేబినెట్ సబ్ కమిటీ అయ్యింది. ఈ సమావేశంలో బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఉద్యోగ సంఘాల నేతలు బండి శ్రీనివాస్, బొప్పరాజు వెంకటేశ్వర్లు, కె.వెంకట్రామిరెడ్డి, సాయి శ్రీనివాస్, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, హృదయరాజు పాల్గొన్నారు. ఈ భేటీ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు పలు సమస్యలను కేబినెట్ సబ్ కమిటీ ముందు ప్రస్తావించారు. వాటిపై సుదీర్ఘంగా చర్చించిన కేబినెట్ సబ్ కమిటీ.. పర్మినెంట్ నిర్ణయం తీసుకుంది. మిగతా సమస్యలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఉద్యోగులకు సంబంధించి అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

## భారత్ భవన్‌కు శంకుస్థాపన

కార్యాలయాలను బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసుకుంటోంది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో అత్యాధునిక సాంకేతిక హంగులతో ఇంకే పొలిటికల్ పార్టీకి లేని విధంగా అన్ని హంగులతో అత్యాధునిక పరిశోధన, శిక్షణా సంస్థను ఏర్పాటుచేస్తోంది బీఆర్ఎస్ పార్టీ. పొలిటికల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు, ట్రైనింగ్ క్లాసుల నిర్వహణ, కార్యకర్తలు, నాయకులకు అవసరమైన సమస్త, సమగ్రమైన ఇన్‌ఫర్మేషన్ లభించే సెంటర్‌గా భారత్ భవన్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్‌ను రూపొందించనున్నారు. ఈ బిల్డింగ్‌ను మొత్తం 15 అంతస్తుల్లో నిర్మించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.అయితే ఈ కేంద్రానికి దేశంలోని ఏ ప్రాంతం నుంచి కార్యకర్తలు వచ్చినా.. సమస్త సమాచారం లభించేలా, అందరికీ సమగ్రమైన శిక్షణ ఇచ్చే విధంగా దీన్ని తీర్చిదిద్దనున్నారు. పెద్ద పెద్ద మీటింగ్ హాళ్లు, మోడ్రన్ డిజిటల్ లైబ్రరీ, వివిధ భాషల దిన పత్రికలు, వాటిల్లో వచ్చే వార్తల సమాచారాన్ని సేకరించటం, పార్టీ నేతలకు అవసరమైన సమాచారాన్ని అందించడం, రాష్ట్రాల వారీగా, రంగాల వారీగా వివరాలను సమీకరించడం, వాటిని క్రోడీకరించడం వంటివి ఇక్కడ చేయనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలకు ఇక్కడ శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన తరగతి గదులు, సమావేశ మందిరాలను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాదు శిక్షణకు వచ్చే కార్యకర్తలు అక్కడే ఉండేందుకు అవసరమైన వసతి ఏర్పాట్లు కూడా ఈ బిల్డింగ్‌లో ఉండనున్నాయి. మరోవైపు దేశంలోనే అత్యంత పేరున్న సంస్థల్లో పనిచేసిన కొందరు సీనియర్లను శిక్షణ, పరిశోధన కార్యక్రమాల కోసం నియమించనున్నట్టు సమాచారం. న్యాయనిపుణులు, రిటైర్డ్ అధికారులు, రాజకీయ నిపుణులను సమన్వయకర్తలు, శిక్షకులు, సబ్జెక్ట్ నిపుణులుగా నియమించనున్నారు.

## బీజేపీ-బీఆర్ఎస్ రెండూ ఒకటే

అవసరానికి తగ్గట్లు వేషాలు మారుస్తూ, జనాలను పిచ్చోళ్ళను చేయడమే బీజేపి-బీఆర్ఎస్ రహస్య అజెండా అని షర్మిళ ధ్వజమెత్తారు. ఇన్నాళ్లు బీజేపీతో చంద్రశేఖర్ రావు నడిపిన దోస్తానా నువ్వు కొట్టినట్లు చెయ్యి - నేను ఏడ్చినట్లు చేస్తా అన్న చందంగా కొనసాగిందన్నారు షర్మిల. ఇంతకు సీఎం నడిపే రహస్య దోస్తానా.. ప్రీ పోల్ ఒప్పందమా.? లేక పోస్ట్ పోల్ ఒప్పందమా.? అని షర్మిల నిలదీసారు. కమలం ముసుగు కప్పుకొని కారులో తిరిగే చంద్రశేఖర్ రావు అసలు విషయం బయటపెట్టాలని షర్మిళ డిమాండం చేసారు. సీఎం చంద్రశేఖర్ రావు అవినీతి గురించి మాట్లాడని బీజేపీ సైతం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

రాబోయే ఎన్నికల్లో చంద్రశేఖర్ రావుకు మద్దతు తెలపడమే బీజేపీ రహస్య ఒప్పందమా.? అని సంచలన వ్యాఖ్యలు చేసారు. బీజేపీ అభ్యర్థులు సీఎంకు సప్లయింగ్ కంపెనీలా మారడమే సీక్రెట్ అగ్రిమెంటా.? అని ఎద్దేవా చేసారు. చంద్రశేఖర్ రావుకు సీట్లు తక్కువ పడితే ఎమ్మెల్యేలను అందించడమే తెర వెనుక ఒప్పందమా.? ఏ ఒప్పందం లేకపోతే చంద్రశేఖర్ రావు అవినీతిపై చర్యలు ఏవి? కవిత అరెస్టుపై ఎందుకీ సాగదీత.? తక్షణం బీజేపీ నోరు విప్పాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు షర్మిల.

## రాయలసీమపై టీడీపీ ఫోకస్

శత జయంతి సందర్భంగా ఇటీవల మహానాడు రెండో రోజు టీడీపీ మినీ మేనిఫెస్టో ప్రకటించింది. అందులో 6 కీలక హామీలు ఉండగా, దసరా సమయానికి వచ్చే ఎన్నికలకు పూర్తి స్థాయి మేనిఫెస్టోను పార్టీ అధినేత చంద్రబాబు ప్రజల ముందుకు తీసుకురానున్నారు. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. రాయలసీమలో పాదయాత్ర పూర్తి కావస్తున్న సందర్భంగా నారా లోకేశ్ సీమ మొత్తానికి 3 కీలక హామీలను ప్రకటించనున్నారని తెలుస్తోంది. సీమకు చెందిన టీడీపీ నేతలతో చర్చించి చంద్రబాబు ఈ విషయాలను ఖరారు చేశారని సమాచారం.

### రాయలసీమ కోసం టీడీపీ కీలక ప్రకటన

టీడీపీ మిషన్ రాయలసీమ పేరుతో నారా లోకేష్ త్వరలోనే సీమ ప్రజలకుగానూ మూడు హామీలు ఇవ్వనున్నారని తెలుస్తోంది. మిషన్ రాయలసీమ ప్రణాళికలో భాగంగా అన్నదాత ఆదాయం రెండింతలు చేయడం, నీటి వినియోగం ప్రతీ ఒక్కరి హక్కు, రాయలసీమను యువతకు ఉపాధి కేంద్రంగా మార్చుతామని యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రకటించనున్నారని సమాచారం. కడప మునిసిపల్ కార్పొరేషన్ లో రాజ రాజేశ్వరి కళ్యాణ మండపం వేదికగా జరగనున్న కార్యక్రమంలో లోకేష్ ఈ 3 హామీలపై ప్రకటన చేసే అవకాశం ఉంది. ఈ ప్రకటన వచ్చే వరకు ఇందులో ఏమైనా మార్పులు చేసే దిశగా పార్టీ కీలక నేతలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

### టీడీపీలో చేరిన కమలాపురం నేతలు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో కమలాపురం నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. చెన్నముక్కపల్లి విడిది కేంద్రంలో కమలాపురం నియోజకవర్గం తప్పెట్ల గ్రామానికి చెందిన సర్పంచ్ గడికోట శాంతి, భర్త సుధాకర్ రెడ్డి, గండిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచులు గాలి ప్రసాద్ రెడ్డి, దర్శన్ రెడ్డి, మిట్టపల్లికి చెందిన మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, గోనుమాకపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, అంబవరం మాజీ ఎంపీటీసీ ముంతా జానయ్య, సీనియర్ నేతలు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర రెడ్డి, దళిత నేతలు కొప్పుల జగన్, అనిల్, చంటితో పాటు పలువురు దళిత యువకులు సోమవారం లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు యువ నేత లోకేష్.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కమలాపురంలో గెలుపేలక్ష్యంగా టీడీపీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాక్షసపాలనను అంతమొందిస్తేనే కడప జిల్లా వాసులకు స్వేచ్ఛ కలుగుతుందన్నారు. సీఎం సొంత జిల్లాలోనే ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉందని, కడప జిల్లాలోనూ జగన్ పనైపోయిందని లోకేష్ వ్యాఖ్యానించారు. సీఎం జగన్ ను నమ్ముకున్నవారే వైసీపీ నుండి బయటకు వస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ జగన్ కు కడప జిల్లాలో ఎదురుగాలి వీచిందని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వారు లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. మిట్టపల్లికి చెందిన 20 కుటుంబాలు, గంగిరెడ్డిపల్లికి చెందిన 30 కుటుంబాలు, గోనుమాకులపల్లికి చెందిన 30 కుటుంబాలు, అలిదిన, పాయసంపల్లి, పడదుర్తి, చడిపిరాళ్లకు చెందిన ఎస్సీలు, ఎస్ఆర్ నగర్, జెబి నగర్ కాలనీ, ఉప్పర్పల్లికి చెందిన 40 కుటుంబాలు, తోలగంగనపల్లికి చెందిన 8 కుటుంబాల వారితో పాటు పలువురు టీడీపీలో చేరారు.

## ఐదు రోజులు జర జాగ్రత్త

కూడా గరిష్ఠంగా 42 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదు కానున్నట్టు పేర్కొంది. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో 39 నుంచి 41 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. వడగాడ్పుల నేపథ్యంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని హెచ్చరించింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. ఇదిలా ఉంటే ఆదివారం రోజు సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి కుండపోత వర్షం కురిసినట్టుగానే కొన్ని జిల్లాల్లో వచ్చే మూడు రోజులు కూడా తేలికపాటి నుంచి ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం కూడా ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

అయితే దక్షిణ చత్తీస్‌గఢ్ మీదుగా ఉపరితల అవర్తనం కొనసాగుతోందని ఉత్తర చత్తీస్‌గఢ్ నుంచి విదర్భ మీదుగా తెలంగాణ వరకు ద్రోణి విస్తరించి ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.మరోవైపు.. దేశంలోకి నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యం కానుందని వాతావరణ శాఖ చెబుతోంది. మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఆలస్యంగానే కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అంటే జూన్ 7 తర్వాతే రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉందన్న మాట. ఆ తర్వాతే అక్కడి నుంచి కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా దేశంలోని ఇతర రాష్ట్రాలకు రుతుపవనాలు విస్తరిస్తాయి. ఇక అప్పటివరకు వడగాలులు, వర్షాల దోబూచులాటలు తప్పవు.

## హైదరాబాద్‌లో 1.83 లక్షల కోట్లకు ఐటీ ఎగుమతులు

నిలబెట్టామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఐటీ సెక్టార్‌లో 3.20 లక్షల ఉద్యోగాలు ఉంటే.. ఇప్పుడు 7 లక్షలకు పైచిలుకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి వచ్చామని చెప్పారు. ఐటీ రంగం దూసుకెళ్లేందుకు తమ టీమ్ బాగా పని చేస్తోందని కేటీఆర్ ప్రశంసించారు. ఐటీ రంగంలో కేంద్రం నుంచి సహకారం ఏమీ లేదని విమర్శించారు. మాట సాయం తప్ప కేంద్రం ఎలాంటి అండదండలు అందించలేదని అన్నారు. యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన ఐటీఐఆర్‌ను కూడా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. అయినా నిలదొక్కుకుని ఐటీ రంగాన్ని అగ్రభాగాన నిలబెట్టామని కేటీఆర్ తెలిపారు.

### త్వరలో ఈ మొబిలిటీ వీక్

నల్లగొండ, సిద్దిపేట, సిరిసిల్ల, వరంగల్, మహబూబ్‌నగర్ లాంటి పట్టణాలకు కొత్త ఐటీ సంస్థలు వస్తున్నాయని కేటీఆర్ చెప్పారు. “వరంగల్‌కు టెక్ మహీంద్రా, జెన్ ప్యాక్ లాంటి సంస్థలు వస్తున్నాయి. మహబూబ్‌నగర్‌లోనూ కొన్ని సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. నల్లగొండ వంటి టైర్ 2 పట్టణాలకు పరిశ్రమలు వస్తున్నాయి. ఫాక్స్‌కాన్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. త్వరలోనే ఈ మొబిలిటీ వీక్ నిర్వహించబోతున్నాం. టీ వర్క్స్ సంస్థకు ఇటీవలే కేంద్రం అవార్డు ఇచ్చింది. టీ వర్క్స్ స్ఫూర్తితో మహారాష్ట్ర ఎం వర్క్స్ ఏర్పాటు చేయబోతుంది అని కేటీఆర్ తెలిపారు.

### హైదరాబాద్‌కు బాష్

హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు జర్మనీ కంపెనీ బాష్ ముందుకొచ్చిందని కేటీఆర్ చెప్పారు. “మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ హైదరాబాద్‌కు వస్తోంది. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ సెంటర్ ఈ ఏడాది వస్తుంది. మరో రెండేళ్లలో డజోన్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ వస్తోంది. అమెరికాకు చెందిన వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ హైదరాబాద్‌లో డెవలప్ సెంటర్ నిర్మిస్తోంది. అమెరికాకు చెందిన జాప్‌కామ్ సెంటర్ కూడా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. టెక్నిప్ ఎఫ్ఎంసీ కంపెనీ సెంటర్ కూడా వస్తోంది” అని కేటీఆర్ అన్నారు.

### బెల్లంపల్లికి వాషింగ్టన్ సంస్థ

“ఈ మధ్య అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్‌లో అనేక మంది పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యాను. బెల్లంపల్లిలో పెట్టుబడులు పెట్టేందుకు రెండు వాషింగ్టన్ కు చెందిన కంపెనీలు ఆసక్తి చూపాయి. అనేక అమెరికా కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్నాయి. అమెరికాకు చెందిన క్వాల్‌కామ్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. గూగుల్ కూడా హైదరాబాద్‌లో అతిపెద్ద కేంద్రం నిర్మిస్తోంది. భారత్ కంపెనీ ఎల్‌టీఐ మైండ్ ట్రీ కంపెనీ వరంగల్‌లో పెట్టుబడులు పెడుతోంది. గ్రిడ్ డైనమిక్స్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. సైబర్ నేరాలు అరికట్టేందుకు సైబర్ క్రైమ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తెస్తున్నాం” అని కేటీఆర్ ప్రసంగించారు.

## పర్యావరణం కాపాడడం మనందరి బాధ్యత

**అనకాపల్లి** ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి ఆధ్వర్యంలో బొజ్జన్న కొండ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా హాజరైన పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ , కలెక్టర్ చేతుల మీదగా మొక్కలు నాటడం జరిగినది. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణంలో కాలుష్యం వల్ల కలిగే నష్టాల్ని తగ్గించుకోవచ్చని, పర్యావరణం కాపాడుకోవడం మనందరి బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాంద్రేగుల విష్ణుమూర్తి ,అనకాపల్లి జిల్లా ట్రైనీ కలెక్టర్ , ఎంపీపీ గొర్లి సూరిబాబు ,జడ్పీటీసీ వైస్ చైర్మన్ భీశెట్టి వరాహ సత్యవతి ,మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సభను విజయవంతం చెయ్యండి

### - మాజీ ఎమ్మెల్సీ పిలుపు

**గాజువాక** ఈ నెల 8 వ తేదీన విశాఖ లో జరగబోయే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా బహిరంగ సభ ను విజయ వంతం చెయ్యాని మాజీ ఎమ్మెల్సీ, బీజే పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవ్ కోరారు.విశాఖ జిల్లా గాజువాకలో మాట్లాడుతూ దేశ ప్రధాని తొమ్మిది ఏళ్ల పాలన లో ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని ఎక్కడ ఒక్క అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నార న్నారు. అలాగే దేశం లో అనేక సంస్కరణ లు చేపట్టారని అనేక సంక్షేమ పథకాలును కూడా ప్రవేశపెట్టారని మహిళ లకు పెద్ద పీట వేసి వారికీ ఉన్నత స్థాయి కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ కి కూడా బీజేపీ ప్రభుత్వం అనేక ప్రాజెక్ట్ లు, పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని చెప్పారు.

## అనాధలైన పిల్లలకు ఆదానీ సాయం

**భువనేశ్వర్ :** గత మూడు దశాబ్దాల్లో అత్యంత ఘోరమైన రైలు ప్రమాదంగా నిలిచింది ఒడిశా రైలు ప్రమాదం. ఈ దుర్ఘటనలో 277 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. దాదాపు వెయ్యి మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అందులో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా తీవ్ర విషాదం నింపింది ఈ రైలు ప్రమాదం. ఎంతో మంది తమ వారిని కోల్పోయారు. చిన్నా పెద్దా చాలా మంది చనిపోయారు. గుండెలవిసే రోదనలు ఆ ప్రాంతంలో మిన్నంటింది. ఈ ప్రమాదంలో పలువురు చిన్నారులు తమ తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయి అనాథలుగా మారారు. ఇలాంటి దుర్భర పరిస్థితిలో తన వంతు సాయం చేసేందుకు బిలియనీర్, దిగ్గజ వ్యాపార వేత్త గౌతమ్ అదానీ ముందుకొచ్చారు. ఈ దుర్భర స్థితిలో మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల చదువు బాధ్యతను తాము తీసుకుంటామని గౌతమ్ అదానీ ప్రకటించారు. వారి చదువుకు అయ్యే ఖర్చునంతా తామే భరిస్తామన్నారు. ఉచితంగా విద్యను అందించి వారికి మంచి భవిష్యత్ కల్పిస్తామని చెప్పారు. ఈ మేరకు గౌతమ్ అదానీ ట్వీట్ చేశారు. ‘ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంతో అందరం తీవ్రంగా కలత చెందాం. ఈ ఘోర దుర్ఘటనలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పాఠశాల విద్యను అందించాలని అదానీ గ్రూప్ నిర్ణయించుకుంది. బాధితులను ఆదుకోవడం మనందరి ఉమ్మడి బాధ్యత. వారి కుటుంబాలకు, పిల్లలకు మంచి భవిష్యత్ అందించండి’ అంటూ గౌతమ్ అదానీ తన ట్వీట్ లో పేర్కొన్నారుఒడిశా రైల్వే ప్రమాదంపై ఉన్నతాధికారులు కీలక వివరాలు వెల్లడించారు. ఇప్పటికే రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ “ఎలక్ట్రానిక్ ఇంటర్‌లింకింగ్ సిస్టమ్”లో లోపం వల్ల ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా తెలిపారు. రైల్వే బోర్డ్ అధికారులు దీనిపై మరికొన్ని వివరాలు అందించారు. వాళ్లు చెప్పిన వివరాల ఆధారంగా చూస్తే.. ప్రమాదం జరిగిన బాలాసోర్‌లోని బహనగబజార్ వద్ద నాలుగు ట్రాక్‌లున్నాయి. ఇందులో మధ్యలో ఉన్న రెండు మెయిన్ లైన్స్. వీటికి రెండు వైపులా లూప్ లైన్స్ ఉన్నాయి. ఈ రెండు లూప్ లైన్స్‌లోనూ రెండు గూడ్స్ ట్రైన్‌లు ఐరన్ ఓర్ లోడ్‌తో ఉన్నాయి. అదే సమయానికి షాలిమార్ చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ చెన్నై నుంచి హౌరా వైపు వస్తోంది. అటు బెంగళూరు హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఎదురుగా హౌరా నుంచి వస్తోంది. మధ్యలో ఉన్న రెండు మెయిన్ లైన్స్‌కీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గంటకు 128కిలోమీటర్ల వేగంతో దూసుకొస్తోంది. హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 126కిలోమీటర్ల వేగంతో వస్తోంది. సిగ్నలింగ్‌లో పొరపాటు వల్ల కోరమాండల్ లూప్‌లైన్‌లోకి వెళ్లి గూడ్స్‌ని ఢీకొట్టినట్టు రైల్వే బోర్డ్ అధికారులు వివరించారు. అయితే.. ఇది కచ్చితంగా సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం వల్లే జరిగిందని చెప్పడానికి లేదని వెల్లడించారు.

## ఆది పురుష్ రిలీజ్‌కు చినజీయర్

**హైదరాబాద్ :** యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన మైథలాజికల్ మూవీ ‘ఆది పురుష్’ రిలీజ్ కు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం ఇప్పుడు సినీ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జూన్ 6న సాయంత్రం 5గంటలకు ప్రారంభం కానుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన మరో అప్ డేట్ తెగ వైరల్ అవుతోంది. ఈ కార్యక్రమానికి చినజీయర్ స్వామీజీ గెస్ట్ గా రాబోతున్నారు. ఆయనతో పాటు చిన జీయర్ భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారని సమాచారం. అత్యంత గ్రాండ్ గా జరగనున్న ‘ఆది పురుష్’ ప్రీ రిలీజ్ ఈవెంట్ తిరుపతిలోని రీ వెంకటేశ్వర యూనివర్సిటీ గ్రౌండ్స్ లో జరగనుండగా.. ఇప్పటికే దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు తెలుస్తోంది. అయితే చాలా మందికి టికెట్లు కూడా ఇచ్చారని ప్రచారం కూడా జరుగుతోంది. దీంతో ఓ పక్క ప్రభాస్ ఫ్యాన్స్, మరో పక్క చిన జీయర్ భక్తులు.. ఈవెంట్ కు హాజరై మహా సముద్రాన్ని తలపించేలా గ్రౌండ్ నిండిపోతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.’ఆది పురుష్’ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను తిరుపతిలోనే ఎందుకు ఏర్పాటు చేశారన్న విషయంపై చర్చ సాగుతోంది. ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి ఎంతటి ఘన విజయాన్ని సొంతం చేసుకుందో అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమా పార్ట్ 1 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను కూడా తిరుపతిలోని ఎస్వీ గ్రౌండ్స్ లోన నిర్వహించారు. ఆ తర్వాత ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయింది.

## డా.బి.ఆర్. అంబేద్కర్ భవన్ స్థలాన్ని
# సర్వే చేసి హద్దులు చూపండి

**- మండల తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన దళిత నేతలు**



**ఎమ్మిగనూరు** డా.బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణం కై కేటాయించిన ఎమ్మిగనూరు గ్రామ సర్వే నంబర్లు 251/1,251/3 పైకిలో గల విస్తీర్ణం: 1.60 ఎకరముల భూమిని సర్వేయర్ తో సర్వే చేయించి భూమి సరిహద్దులు చూపించి, చుట్టూ కంచె వేయించి భవిష్యత్తులో అన్యాక్రాంతమునకు గురికాకుండా స్థలాన్ని పరిరక్షించాలని దళిత ప్రజా సంఘాలనేతలు సోమవారం ఎమ్మిగనూరు మండల తహసిల్దార్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మండల తహసిల్దార్ స్పందిస్తూ.. సర్వేయర్ ను పంపి సర్వే చేసి సరిహద్దులు చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, పూలే అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్ ఏ.సి.దేవదానం, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకవీడు రాజు, మాల మహానాడు (జూపూడి వర్గం) తాలూకా ప్రధాన కార్యదర్శి కె.యం.ఉసే నప్ప, దళిత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని,ంఎఈబజ నాయకులు డి. సంజీవ్, కెవిపిఎస్ నాయకులు సుమా ల అంతోని, గుంటేప్ప తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూలో శాస్త్రోక్తంగా పంచగవ్యాధివాసం



**తిరుమల** జమ్మూలోని మజీన్ గ్రామంలో తావి(సూర్యపుత్రి) నది ఒడ్డున టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం శాస్త్రోక్తంగా పంచగవ్యాధివాసం నిర్వహించారు. వైదిక కార్యక్రమాల్లో భాగంగా బింబశుద్ధి కోసం పంచగవ్యాధివాసం చేపట్టారు. ముడిశిలను శిల్పులు చాకచక్యంగా స్వామి, అమ్మవార్ల విగ్రహాలుగా మలుస్తారు. ఈ క్రమంలో సుత్తి, ఉలి దెబ్బలకు వేదనకు గురయ్యే విగ్రహాలకు ఉపశమనం కల్పించడం కోసం పంచగవ్యాలైన పాలు, పెరుగు, నెయ్యి, గోమయం, గోమూత్రంతో అభిషేకం చేశారు. ముందుగా అక్షిణ్మోచనం, నవకలశస్నపనం నిర్వహించారు. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపడతారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణ దీక్షితులు, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డెప్యూటీ ఇఇ రఘువర్మ, డెప్యూటీ ఇఇ(ఎలక్ట్రికల్) చెంగల్రాయలు, ఏఈవో కృష్ణారావు, ఏఈ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ
# మనందరి బాధ్యత




**తిరుపతి** పర్యావరణ పరిరక్షణపై మనందరం మేల్కోవలసిన బాధ్యత ఉందని రానున్న భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సోమవారం ఉదయం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం -2023 పురస్కరించుకొని జాయింట్ కలెక్టర్ అవగాహన ర్యాలీని ప్రారంభించి, సమావేశంలో ప్రసంగించి , ప్రతిజ్ఞ చేయించి, వ్యాసరచన పోటీలో ప్రతిభ ఘనపరిచిన పలు పాఠశాలల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు.జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ అని కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఎన్. సి. సి, పరిశ్రమలు, వైద్య ఆరోగ్యశాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని సోమవారం ఉదయం జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ ఎస్పీ కులశేఖర్ స్థానిక ఎస్ వి ఆర్ట్స్ కళాశాల నుండి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్ మీదుగా రామచంద్ర పుష్కరిణి చేరుకొని అక్కడ కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.జేసీ మాట్లాడుతూ పర్యావరణం పై మనం ఇప్పుడు మేల్కోకపోతే రానున్న భావితరాలకు అన్యాయం చేసిన వారు అవుతామని బాధ్యతగా చిన్న చిన్న పరిష్కారాలతో ప్లాస్టిక్ వాడకుండా క్లాత్ బ్యాగులు వాడడం, పొల్యూషన్ కలిగించే వాహనాలు వాడకుండా ప్రజా రవాణా వాహనాలు వాడడం, బ్యాటరీ వాహనాలపై ముగ్గు చూపడం వంటి వాటిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఉదాహరణకు రెండు మూడు నెలల కోవిడ్ సమయంలో వాహనాలు తిరగకపోవడం వల్ల కాలుష్యం వల్ల కనపడని పెద్ద పెద్ద పర్వతాలు దూర ప్రాంత ప్రజలకు కనబడడం, సకాలంలో వర్షాలు కురిసి త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఉండడం వంటివి మనం చూసామని అన్నారు. దశాబ్దాల తరబడి మనం వాతావరణాన్ని కాలుష్యం చేస్తే కేవలం రెండు మూడు నెలలలో కోవిడ్ సమయంలో వాతావరణం మార్పులు జరిగి కాలుష్యం నియంత్రించబడిందని మనం గుర్తించాలని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణం అన్నది మన చుట్టుపక్కల మనతోపాటు ఉన్న గాలి నీరు భూమి వంటివి కాలుష్యం కాకుండా చూడాలని అన్నారు. నేడు ఈ కార్యక్రమంలో ఎన్. సి. సి, వివిధ పరిశ్రమలు, వైద్య ఆరోగ్యశాఖ, కళాశాలల యువత పాల్గొనడం సంతోషంగా ఉందని పర్యావరణహిత కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశ అనంతరం వివిధ వకృత్వ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి పర్యావరణాన్ని కాపాడుదాం అనే ప్రతిజ్ఞను చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ నరేంద్ర, ఎన్. సి. సి 29 ఆంధ్ర బెటాలియన్ కల్నల్ శివరాజ్, వీరభద్రం, రీజనల్ సైన్స్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ, ప్రొఫెసర్ దామోదరం, వాకర్స్ అసోసియేషన్ రామారావు జిల్లా అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తిరుమల అడవులను దేశంలోనే
# అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలి

**- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా టీటీడీ ఈవో ఏవి. ధర్మారెడ్డి**



**తిరుమల** భూలోక వైకుంఠమైన తిరుమలలో భక్తులకు మరింత ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు అడవులను దేశంలోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని టీటీడీ ఈవో ఏవి. ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన స్పెషల్ టైపు కాటేజీల వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువైన తిరుమల క్షేత్రాన్ని కాలుష్య రహిత క్షేత్రంగా తీర్చిదిద్దడానికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో 2 వేల మొక్కలు అన్ని విభాగాధిపతుల పర్యవేక్షణలో నాటనున్నట్లు తెలిపారు. ఇందులో ఫైకాస్ డల్హౌసి అనే రావి, మర్రి జాతికి చెందిన వృక్షాలు ఉన్నట్లు తెలిపారు. ఈ జాతి వృక్షాలు తిరుమలలో నాలుగు మాత్రమే ఉన్నాయని చెప్పారు.

తిరుమలలో పచ్చదనం పెంపొందించినందుకుగాను టీటీడీ ఇప్పటికే మూడుసార్లు పర్యావరణ అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. శేషాచల అడవుల్లో సహజసిద్ధంగా ఎర్రచందనం మొక్కలు ఏ విధంగా అయితే పెరుగుతాయో, పశ్చిమ కనుమల్లో ఫైకాస్ డల్హౌసి మొక్కలు అదేవిధంగా పెరుగుతాయన్నారు. సప్తగిరులలో జీవవైవిధ్యం, పచ్చదనం పెంపొందించడంలో భాగంగా 3 వేల హెక్టార్లలో శ్రీ గంధం, మర్రి, రావి, మాను సంపంగి, పొగడ, కదంబం మొదలైన జాతుల వృక్షాలను నాటుతున్నట్లు తెలియజేశారు. ఈ మొక్కలను సంరక్షించడంతో పాటు అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు, భూమిలో నీటి శాతం పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి తిరుమలలో పచ్చదనానికి పాటుపడాలన్నారు.ఈవో తో పాటు నరసారావు పేటకు చెందిన శ్రీమతి పద్మ , అబుదాబికి చెందిన వంశీకృష్ణ మొక్కలు నాటారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం కార్యక్రమం



**ఎమ్మిగనూరు** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా జనాభాతో పాటు కాలుష్యం పెరుగుతూనే ఉంది. దీంతో పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవమైన జూన్ 5న ఎమ్మినూర్ పురపాలక సంఘం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం మరియు ప్లాస్టిక్ నియంత్రణ పై దృష్టి పెట్టింది. ఈ కార్యక్రమంను పురస్కరించుకొని ఎమ్మిగానుర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కె. ఎస్. రఘు వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో లక్ష మొక్కలను నాటే కార్యక్రమానికి సంకల్పించామని అందుకు కావలసినటువంటి ప్రణాళికను సంసిద్ధత చేసుకున్నామని వారు తెలుపుతూ మారుతున్న మానవుని జీవనశైలిలో పర్యావరణ పరిరక్షణ, మొక్కల ప్రాముఖ్యత గురించి , వారు వివరించారు మొక్కల వలన మనకు అనేక లాభాలు కలిగి ఉన్నాయని మొక్క గాలిని ఇస్తుంది, నీడనిస్తుంది, ఆహారాన్నిస్తుంది, ఆర్థిక సమృద్ధిని చేకూరుస్తుంది, ఇంధనాన్ని సమకూరుస్తుంది, మనం తినే ఆహారాన్ని, గుడ్డలనీ స్తుంది ఇలా అనేక లాభాలు ఉన్నాయని కావున ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి జీవవైవిధ్యంలో పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు విధిగా బాధ్యతగా వ్యవహరించాలని వారు తెలియజేస్తూ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, డి ఈ ఈ మనోహర్ రెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు మరియు సత్యన్న, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గోపాలకృష్ణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం సీఎం వైఎస్ జగన్
# పోలవరం పర్యటన

**అమరావతి** మంగళవారం నాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏలూరు జిల్లా పోలవరం లో పర్యటిస్తారు. పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలన, అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పోలవరం ప్రాజెక్ట్ వద్దకు చేరుకుంటారు, అక్కడ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలిస్తారుఏ. తరువాత ప్రాజెక్ట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు

## పద్మనాయక కళ్యాణ మండపానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**కోరుట్ల** పట్టణ కేంద్రంలో పద్మనాయక కళ్యాణ మండప నిర్మాణానికి సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు భూమి పూజ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రావు, జగిత్యాల, ఎమ్మెల్యే డాక్టర్ యం.సంజయ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్. చెన్నమనేని రమేష్ బాబు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరన్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం- లావణ్య అనిల్,పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు. డాక్టర్ అనూప్ రావు, డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, సీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని శ్రీనివాసరావు, పట్టణ ప్రముఖులు వెలమ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు...

## వైన్ షాపులముందు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి



**సూర్యాపేట** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను.. వైన్ షాపుల ముందు, బెల్టు షాపుల ముందు నిర్వహించాలనీటూ.. నల్లగొండ ఎంపీ ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ప్రజల్లో ఃఖీూ పట్ల ఉన్న వ్యతిరేతను కప్పిపుచ్చడానికే.. ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుందని విమర్శించారు. సూర్యాపేట జిల్లా పరిధిలోని.. మేళ్లచెరువు మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఉత్తమ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం రోజుకొక వేడుక చొప్పున నిర్వహిస్తున్న తీరుపై ఆయన మండి పడ్డారు. రైతులను ఏం ఉద్ధరించారని రైతు దినోత్సవాలు చేస్తున్నారని.. నాలుగున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఋణ మాఫీ జరగలేదని ప్రశ్నించారు. అలాగే.. ఉచితంగా ఇస్తానన్న ఎరువులు ఈరోజుకీ ఇవ్వలేదని గుర్తు చేశారు. నిన్న జరిగిన పోలీసు దినోత్సవంపై ఆయన ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్త భ్రష్టు పట్టిందని.. వారు ఎమ్మెల్యేలకు లంచం ఇచ్చి పోస్టింగులు తెచ్చుకుంటున్నారని ఆరోపించారు. ఃఖీూ కు అనుబంధ సంస్థల పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ఆ పార్టీ నాయకులు అంటే సాండ్, లాండ్, వైన్స్, మైన్స్ ల దోపిడీలనీ ప్రజలు అనుకుంటున్నరని తెలిపారు. 2014 లో 69 వేల కోట్లు ఉన్న అప్పు ఈరోజుకీ 5లక్షల కోట్లకు చేరిందని అందుకు ఉత్సవాలు జరపాలని వ్యగ్యాస్త్రాలు సందించారు. నేను ఎలక్షన్స్ కు దూరంగా ఉంటానన్న వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదని ఈసారి హుజూర్ నగర్ నుంచే పోటీ చేస్తానని స్పష్టత ఇచ్చారు.

## పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భవిష్యత్తు



పర్యావరణ పరిరక్షణ తోనే భావితరాలకు భవిష్యత్తు అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు..సోమవారంజూన్-5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొనికోరుట్ల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య- అనిల్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లతో కలసి మొక్కలు నాటారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రకృతి అందిస్తున్న వనరులను విచ్చలవిడిగా వినియోగిస్తే భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన గాలి, నీరు పొందలేవని చెప్పారు. ప్రకృతిలో భాగమైన వృక్షలను సంరక్షించడం ద్వారా పరిశుభ్రమైన గాలి అందరికీ లభిస్తుందన్నారు. సకాలంలో వర్షాలు పడాలన్న వృక్ష సంపదను కాపాడుకోవాలని సూచించారు.వివిధ రకాల కాలుష్యాలను అధిగమించడానికి మానవాళి స్వచ్ఛమైన ప్రాణవాయువును పీల్చడానికి పచ్చని చెట్లను పెంచడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ఉద్యోగస్తుల వరకు తమ తమ పరిసరాల్లో వీలైనన్ని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో
భాగ్యస్వాములమవుతామని గుర్తెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి బట్ట సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడాలని తెలియజేస్తూ, జ్యూట్ బ్యాగులను మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చిటి వెంకట్రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, ఎంపీపీ తోట నారాయణ, నాయకులు ఆడెపు మధు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారుశ్రీ వేంకటేశ్వర సమాఖ్య సభ్యులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని 31 వ వార్డులోని శ్రీ వేంకటేశ్వర సమాఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ అయాజ్ హజరై సమాఖ్య సంఘం సభ్యులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.అలాగే ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాలను సంఘం సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ పెండెం గణేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, మెప్మా సీవో సోమిడి శివ కుమార్,ఆర్పీ గంగ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

## పేరుపాలెం బీచ్ లో స్వచ్ఛ భారత్

**నరసాపురం** ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి, పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి ,, ఎస్పీ రవి ప్రకాష్ లు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మొగల్తూరు మండలం పేరు పాలెం బీచ్ లో స్వచ్ఛభారత్ నిర్వహిం చారు. వివిధ శాఖల సిబ్బందితో కలిసి బీచ్ లో సుమారు ఐదు కిలోమీటర్ల మేర చెత్తాచెదారాన్ని క్లీన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మాట్లా డుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించినప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించగలమన్నారు

## తెలంగాణలో మహిళలపై దాడులు పెరిగాయి

**- రాజస్థాన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కృష్ణ పూనియ**



**హైదరాబాద్** తెలంగాణ ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేసింది. 2014 నుండి ఇప్పటి వరకు మహిళలకు అవమానం జరుగుతుంది. కేసీఆర్ దృష్టిలో మహిళ అంటే కేవలం కవిత మాత్రమేనని రాజస్థాన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కృష్ణ పూనియ అన్నారు. సోమవారం ఆమె గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బిఆర్ఎస్ మొదటి ప్రభుత్వంలో ఒక్క మహిళకు మంత్రి పదవి ఇవ్వలేదు. బిఆర్ఎస్ పాలనలో మహిళలపై దాడులు పెరిగాయి. చైన్ స్నాచింగ్,సైబర్ దాడులు పెరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో మద్యాన్ని నియంత్రణ చేయడంలో కేసీఆర్ సర్కార్ విఫలం అయింది. తెలంగాణలో బిఆర్ఎస్,బీజేపీ ఒక్కటేనని న్నారు.లిక్కర్ స్కామ్ కేసులో బిఆర్ఎస్ నేతలపై చర్యలు ఎందుకు తీసుకోలేదు. ఢిల్లీలో మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసిన సీబీఐ బిఆర్ఎస్ విషయంలో మౌనంగా ఉంది. తెలంగాణలో ఇప్పటి వరకు మహిళలకు కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదు. బిఆర్ఎస్ తీసుకువచ్చిన కల్యాణ లక్ష్మీ పథకంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కమీషన్లు తీసుకుంటున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేధింపులు భరించలేక డిల్లీలో యువతి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. కేసీఆర్ పాలనలో దిశ సంఘటన జరిగింది. మెడికల్ కాలేజీలో వేధింపులు తట్టుకోలేక మెడికో ఆత్మహత్య చేసుకుంది. క్రీడాకారులను బ్రిజ్ భూషణ్ ఇబ్బంది పెడుతున్నా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.

## సప్త గోదావరి పూడికతీత ప్రారంభం

**ఏలూరు** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయం సప్త గోదావరి ప్రాంతాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. సప్తగోదావరిలో పూడికతీత పనులను మంత్రి వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

# శతమానం భవతి



యువ హీరో శర్వానంద్ వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. రక్షితతో ఆయన పెండ్లి రాజస్థాన్ జైపూర్‌లోని లీలా ప్యాలెస్‌లో శనివారం రాత్రి 11 గంటలకు ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బంధుమిత్రులు, సన్నిహితులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. జూన్ 2వ తేదీ నుంచి వీరి పెండ్లి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆ రోజు ఉదయం హల్దీ వేడుక, సాయంత్రం సంగీత్ కార్యక్రమాలు జరిగాయి. రామ్‌చరణ్, సిద్ధార్థ్, అదితీరావ్ హైదరి, యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్, దిల్ రాజు కుటుంబం నుంచి ఆశిష్, హర్షిత్, హన్షిత తదితరులు వివాహానికి హాజరయ్యారు. ఈ ఏడాది జనవరిలో వీరి నిశ్చితార్థం జరిగింది. ఈ నెల 9న హైదరాబాద్‌లో శర్వానంద్, రక్షిత రిసెప్షన్ నిర్వహించబోతున్నారు. రక్షిత రెడ్డి సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నది. శర్వానంద్ ప్రస్తుతం శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో తన కొత్త చిత్రంలో నటిస్తున్నారు.

# పెళ్లి ముచ్చటనేనే చెబుతా!

అగ్ర కథానాయిక కీర్తి సురేష్ పెళ్లి వార్తలు గత కొద్ది రోజులుగా హాట్‌టాపిక్‌గా మారాయి. తన చిన్ననాటి మిత్రుడితో ఈ భామ పెళ్లిపీటలెక్కబోతున్నదని ప్రచారం జరిగింది. అయితే ఈ విషయం గురించి కీర్తి సురేష్‌తో పాటు ఆమె తండ్రి కూడా వివరణ ఇచ్చారు. పెళ్లి వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని తెలిపారు. అయినా సోషల్‌మీడియాలో ఈ అమ్మడి పెళ్లి రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇదిలావుండగా కీర్తి సురేష్ తాజా చిత్రం 'మామన్నన్' ఆడియో వేడుక ఇటీవల చెన్నైలో జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా పెళ్లి తాలూకు ప్రశ్నలే ఎదురయ్యాయి. దీంతో కాస్త అసహనానికి గురైన కీర్తి సురేష్ తనపెళ్లి గురించి మరోమారు అడగొద్దని పాత్రికేయులను కోరింది. 'పెళ్లి విషయంలో ఇప్పటికే స్పష్టత నిచ్చాను. అయినా ప్రతీ సందర్భంలో ఇవే ప్రశ్నలడుగుతున్నారు. ఒకవేళ నా పెళ్లి కుదిరితే నేనే స్వయంగా చెబుతా' అని కీర్తి సురేష్ తెలిపింది. ఇటీవల విడుదలైన 'దసరా' చిత్రంతో కీర్తి సురేష్ తెలుగులో భారీ విజయాన్ని దక్కించుకుంది.



## బ్రో మూవీ స్పెషల్ సాంగ్‌లో

# బాలీవుడ్ భామ

నిన్న మొన్నటి వరకు పెద్దగా అంచనాల్లేని వినోదయ సిత్తం రీమేక్‌పై ఇప్పుడు ఎక్కడలేని అంచనాలు క్రియేట్ అయ్యాయి. మూడు రోజుల క్రితం విడుదలైన మోషన్ పోస్టర్‌తో తిరుగులేని హైప్ క్రియేట్ అయింది. ఫస్ట్‌లుక్ పోస్టరే ఈ రేంజ్‌లో



దింపితే సినిమా ఇంకా ఏ లెవల్లో ఉంటుందన్న ఊహే పవన్ అభిమానుల్లో జోష్ నింపుతుంది. సముద్రఖని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సాయిధరమ్ తేజ్ మరో ప్రధాన హీరోగా నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలోఉంది. ఫాంటసీ కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో చిత్రబృందం బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్‌లతో సినిమాపై మంచి అటెన్షన్ క్రియేట్ చేస్తున్నారు. కాగా ఈ సినిమాలో ఓ పబ్ సాంగ్ ఉండనుందని, దాని కోసం కాస్ట్ లీ పబ్ సెట్ ను కూడా నిర్మించినట్లు తెలుస్తుంది. ఇక ఈ పాట కోసం బాలీవుడ్ భామ ఊర్వశి రౌతులాను చిత్రబృందం ఎంపిక చేసినట్లు తెలుస్తుంది. పవన్ , సాయిధరమ్ తేజ్ లతో కలిసి ఊర్వశి చిందులు వేయనున్నట్లు సమాచారం. ఇక టాలీవుడ్ సినీ చరిత్రలోనే ఇంత కాస్ట్ లీ పబ్ ను ఇప్పటివరకు నిర్మించలేరని ఇన్ సైడ్ టక్. సముద్రఖని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన వినోదయ సిత్తం రీమేక్ గా తెరకెక్కుతుంది. ఒక యాక్సిడెంట్‌లో చనిపోయిన ఓ వ్యక్తి.. తాను చేయాల్సిన పనులు కొన్ని ఉన్నాయని, దానికి మూడు నెలలు సమయం కావాలని తననీ పైకి తీసుకెళ్లడానికి వచ్చిన దేవుడిని ఓ వరం అడుగుతాడు. దానికి దేవుడు ఒప్పుకోవడమే కాకుండా ఆ మూడు నెలలు ఇక్కడే ఉండి ఆ వ్యక్తితో ప్రయాణిస్తాడు. ఆ తర్వాత ఏం జరిగింది? చనిపోయిన వ్యక్తి తాను అనుకున్న పనులను పూర్తి చేశాడా? అనే కథాంశంతో సాగుతుంది. త్రివిక్రమ్ తెలుగు నేటివిటీకి తగ్గట్లు పలు మార్పులు చేర్పులు చేస్తున్నాడు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా సంస్థ నిర్మిస్తుంది.

# అజిత్‌కుమార్ అభిమానులకు గుడ్‌న్యూస్

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్‌కుమార్ సినిమాలకు తెలుగులో కూడా మంచి క్రేజ్ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ హీరో నటిస్తోన్న తాజా చిత్రం . మగిజ్ తిరుమేని దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాకు సంబధించి తాజా అప్‌డేట్ తెరపైకి వచ్చింది. అజిత్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ మూవీ షూటింగ్ ఈ వారంలో షురూ కానుందని ఇన్‌సైడ్ టాక్. లైకా ప్రొడక్షన్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. చెన్నై చంద్రం త్రిష ఈ మూవీలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో దాదాపు ఫైనల్ అయినట్టు కథనాలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పూణే షెడ్యూల్‌తో ఈ సినిమా షూటింగ్ షురూ కానుంది. అక్టోబర్ కల్లా షూటింగ్ పూర్తి చేసి 2024లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేసింది అజిత్ కుమార్ టీం.అజిత్ కుమార్ ఈ ఏడాది యాక్షన్ హీస్ట్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన తునివు సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. హెచ్ వినోథ్ దర్శకత్వం వహించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతంలోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్న లియోలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది త్రిష.



# మహాభారత్ ఫేమ్ 'శకుని మామ' కన్నుమూత



ముంబై: మహాభారత్ టీవీ సీరియల్‌లో శకుని పాత్రను పోషించిన ప్రఖ్యాత నటుడు గుఫి పెయింటాల్ ఇక లేరు. సోమవారం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన వయసు 79 ఏళ్లు, గుఫి మృతిచెందిన సమాచారాన్ని ఆయన బంధువు హితేన్ పెయింటాల్ వెల్లడించారు. సబర్బన్ అంధేరిలోని ఓ ఆస్పత్రిలో ఆయనకు చికిత్స కొనసాగించారు. ఇవాళ ఉదయం 9 గంటలకు ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు హితేన్ తెలిపారు. 1980 దశకంలో గుఫి అనేక హిందీ చిత్రాల్లో నటించారు. సుహాగ్, దిల్‌లగీ లాంటి ఫిల్మ్‌లలో చేశారు. సీఐడీ, హల్లో ఇన్‌స్పెక్టర్ లాంటి టీవీ షోల్లోనూ నటించారు. బీఆర్ చోప్రా తీసిన మహాభారత్ సీరియల్‌లో ఫేమస్ శకుని మామ పాత్రను ఆయన పోషించారు. గుఫికి కుమారుడు, కోడలు, మనువలు ఉన్నారు. అంధేరిలోని శ్మశానవాటికలో ఇవాళ సాయంత్రం ఆయన పార్ధీవదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## శివకార్తికేయన్ మావీరన్ నయా అప్‌డేట్

తెలుగు, తమిళ ప్రేక్షకులకు ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ శివకార్తికేయన్ . ఈ టాలెంటెడ్ హీరో నటిస్తున్న తాజా చిత్రం మావీరన్ . తెలుగులో మహావీరుడు టైటిల్‌తో వస్తోన్న ఈ చిత్రానికి మడొన్నే అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌లో స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఫుల్ బిజీగా ఉంది.మావీరన్ జులై 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మావీరన్‌లో టాలీవుడ్ కమెడియన్ సునీల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని శాంతి టాకీస్ బ్యానర్‌పై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి భరత్ శంకర్ సంగీతం అందిస్తున్నాడు. శివకార్తికేయన్ మరోవైపు అయలాన్ చిత్రంలో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీకి ఆర్ రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు.టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శివకార్తికేయన్ గగనంలో విహరిస్తుండగా.. అతడితోపాటే ఏలియన్ కూడా వెళ్తున్న అయలాన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ ఏడాది తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిన ప్రిన్స్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు శివకార్తికేయన్.

## అభిమానులకు ఐకాన్ స్టార్

# అల్లు అర్జున్ విజ్ఞప్తి

పుష్ప.. ది రైజ్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు అల్లు అర్జున్ . ఈ సినిమాతో ఐకాన్ స్టార్‌గా మారిపోయాడు. ప్రస్తుతం సుకుమార్ డైరెక్షన్‌లో రాబోతున్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్ షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. కాగా ఇవాళ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్క నాటాడు బన్నీ. మొక్క నాటి నీరు పోస్తున్నప్పుడు దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. తన అభిమానులు పర్యావరణాన్ని, భూమిని రక్షించేందుకు మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశాడు. ఈ ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.ఎర్ర చందనం అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కథాంశంతో తెరకెక్కుతున్న పుష్ప చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి సీక్వెల్‌లో కూడా ఫీ మేల్ లీడ్ రోల్‌లో శ్రీవల్లిగా మెరువనుంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అనసూయ భరద్వాజ్, అజయ్, సునీల్, జగదీష్ ఇతర నటీనటులు కీ రోల్స్ చేస్తున్నారు. పార్టు 1కు అదిరిపోయే ఆల్బమ్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మరోసారి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. పుష్ప.. ది రైజ్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించింది. రష్యాలో కూడా విడుదలై టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. సీక్వెల్‌లో వచ్చే సన్నివేశాలు హైటెక్నికల్ వ్యాల్యూస్‌తో ఫస్ట్ పార్టును మించి ఉండబోతున్నాయట.



## తెలుగు ఇండియన్ ఐడల్-2 విజేతగా సౌజన్య.. ప్రైజ్‌మనీ ఎంతంటే?

'ఆహా' ఓటీటీ వేదికగా ప్రసారమవుతున్న 'తెలుగు ఇండియన్ ఐడల్-2'కు తెరపడింది. సీజన్-1కు తిరుగులేని రెస్పాన్స్ రావడంతో సీజన్-2ను మరింత గ్రాండియర్ గా నిర్వహించారు. ఇక ఎప్పుఎప్పుడా అని ఎదురు చూస్తున్న ఫినాలే ఎపిసోడ్ ఆదివారం ముగిసింది. హేమచంద్ర హోస్ట్ గా చేసిన ఈ రియాలిటీ షోకు సంగీత దర్శకుడు థమన్, సింగర్ కార్తిక్, గీతామాధురిలు జడ్జ్‌లుగా వ్యవహరించారు. జయరామ్, సౌజన్య, లాస్య ప్రియ, కార్తికేయ, శృతి నందురిలు ఫైనల్‌కు రాగా.. వీళ్ళలో ఎవరు టైటిల్ విజేతగా నిలుస్తారు అన్న సస్పెన్స్‌కు తెరపడింది. ఈ ఫినాలే ఎపిసోడ్‌కి స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ గెస్ట్‌గా వచ్చి కంటెస్టెంట్‌లను తనదైన శైలిలో ప్రశంసిస్తూ ఈ ఎపిసోడ్‌కు కళ తీసుకొచ్చాడు.ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫినాలే ఎపిసోడ్‌లో సౌజన్య విజేతగా నిలిచింది. అల్లు అర్జున్ చేతుల మీదుగా ట్రోఫీని అందుకుంది. ట్రోఫీతో పాటు సౌజన్య రూ.10 లక్షల నగదు బహుమతి అందుకుంది. మొదటి రన్నరప్‌గా నిలిచిన జయరాజ్ కు 3 లక్షలు, రెండవ రన్నరప్‌గా నిలిచిన లాస్యకు 2 లక్షల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ.. తెలుగు ఇండియన్ ఐడల్ 2 ఫినాలేలో పాల్గొనటం ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపించింది. సంగీతంలో ఎంతో ప్రతిభావంతులైన వీరి ప్రదర్శన చూసి మనసంతా ఆనందంతో నిండిపోయింది. ఈ షో నాకెంతో ప్రత్యేకమైనది, మరచిపోలేని జ్ఞాపకంగా మిగిలిందనాలి. సౌజన్యకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు సింగింగ్ కు గ్యాప్ ఇవ్వలేదు. వచ్చిందంతే. ఇక పై గ్యాప్ ఉండదు. మీరు పాడుతున్న విధానం , తెలుగు భాషపై మీకున్న పట్టును మెచ్చుకోవాలి. రెండేళ్ల చిన్నారికి తల్లిగా ఉంటూ ఎంతో అంకిత భావంతో ఈ పోటీల్లో పాల్గొనటం.. ఓ వైపు సంగీతం, మరో వైపు కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకోవటం అనేది అంత సులువైన విషయం కాదు. అలాగే ఆమె భర్త నుంచి లభించిన సహకారం, ప్రేమ చూస్తే ఆమె ఎంతో అదృష్టవంతురాలని అనిపిస్తుంది. సౌజన్య సాధించిన ఈ విజయం అందరికీ ఎంతో స్ఫూర్తినిచ్చేది. ఆమె సంగీత ప్రయాణంలో ఇలాంటి విజయాలను మరెన్నింటిలో అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నాడు.

